

## అంబేద్కర్‌ను కించపరిచే వ్యాఖ్యలు, పుస్తకంపై దళిత బహుజన సంఘాల నిరసన

**ధర్మారం, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):**

సోషల్ మీడియాలో 'హమారా ప్రసాద్'గా ప్రచారంలో ఉన్న నాగులారపు వరప్రసాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను కించపరిచేలా 'కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రాశారని ఆరోపిస్తూ దళిత, బహుజన సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మిగతా 2 లో


# ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:25


# ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యం

### - ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు







**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుందని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం పెద్దపల్లి ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మిగతా 2 లో

# భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి





### - జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి గుడి చెరువు బండ్ పరిశీలన
### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ ఇతర శాఖల ఆద్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి పరిశీలించారు. మిగతా 2 లో

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

### సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

జిల్లాలో 2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి 410 చౌకధరల దుకాణాల ద్వారా ప్రతి నెల 4,548 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.14 కోట్ల సబ్సిడీతో 1.19 లక్షల మంది లబ్ధిదారులకు 4.74 లక్షల సిలిండర్లను రూ.500కే అందించామని చెప్పారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.245.27 కోట్ల మేర ఆదా జరిగిందన్నారు. గృహజ్యోతి ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామని వివరించారు.పేదల సొంతింటి కల సాకారం.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాకు మంజూరైన 7,199 ఇళ్లలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 5,982 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేశామని చెప్పారు.

### రైతు సంక్షేమానికి ప్రాధాన్యత

వ్యవసాయ రంగానికి 75,257 కనెక్షన్ల ద్వారా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ ఏటా రూ.101 కోట్ల సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుత ఏడాది 571 ఎకరాల్లో ఆయిల్‌పామ్ విస్తరించామని, సూక్ష్మ నీటి సేద్యం కింద 567 ఎకరాలకు రూ.1.33 కోట్ల రాయితీ అందించామని వివరించారు.

### విద్యార్థులకు ఉచిత అల్పాహారం

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత అల్పాహారం అందిస్తున్నామని చెప్పారు. మంథనిలో రూ.7.50 కోట్లతో ఏర్పాటు చేసిన కేంద్రీకృత వంటశాల ద్వారా 694 ప్రభుత్వ పాఠశాలలు, 17 జూనియర్ కళాశాలల్లోని



సుమారు 40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు.

### వైద్య రంగంలో మెరుగైన సేవలు

ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల లబ్ధి చేకూర్చామని చెప్పారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 4,969 మంది మహిళలకు, అసంక్రామిక వ్యాధుల స్క్రీనింగ్‌లో 3.01 లక్షల మందికి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. 108, 102 సేవల ద్వారా 24 వేల మందికి పైగా అత్యవసర రవాణా సేవలు అందించామన్నారు.

### పెద్దపల్లి బస్ డిపో, బైపాస్‌కు చర్యలు

పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి రూ.8.40 కోట్లు మంజూరయ్యాయని, పనులు కొనసాగుతున్నాయని ప్రభుత్వ విప్ తెలిపారు. అలాగే పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి రూ.82 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. నాలుగు వరుసలుగా సెంట్రల్ లైటింగ్‌తో నిర్మించే బైపాస్‌తో పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని అన్నారు.



### పారిశ్రామిక ప్రగతికి ఊతం

టీజీఐపాస్ ద్వారా 31 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి రూ.17.75 కోట్ల పెట్టుబడులతో 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామని తెలిపారు. టీఐడియా, టీప్రైడ్ పథకాల కింద 24 పరిశ్రమలకు రూ.4.49 కోట్ల సబ్సిడీ అందించామని చెప్పారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితో కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో జిల్లాకు వస్తోందని తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్‌లో పరిశ్రమ ఏర్పాటుకు భూమిని గుర్తించామని, దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేములవాడ లో మొత్తం 311 గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు



నిచ్చారు. వినాయక నిమజ్జనానికి కావలసిన, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని మాపక శాఖ అధికారులు సేవలు అందించాలని, పారిశుధ్య పనులు చేయించాలని, క్రేన్లు అందుబాటులో పెట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో గుడి చెరువు బండ్ పార్క్ ను దాదాపు రూ. 12 కోట్లతో అద్భుతంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారని, ఇటీవల మంత్రులు ప్రారంభించారని గుర్తు చేశారు. వేములవాడ పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివస్తున్నారని తెలిపారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్, మున్సిపల్ కమిషనర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌ను కించపరిచే వ్యాఖ్యలు, పుస్తకంపై దళిత బహుజన సంఘాల నిరసన

మొదటిపేజీ తరువాయి

గురువారం ధర్మారం అంబేద్కర్ కూడలిలో సీనియర్ దళిత నాయకుడు బొల్లి నందయ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, హమారా ప్రసాద్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బొల్లి నందయ్య, కాంపల్లి చంద్రశేఖర్, దేవి రాజలింగు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను 'కల్పిత నాయకుడు'గా పేర్కొంటూ పుస్తకం రాయడాన్ని తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అందించిన మహనీయుడని పేర్కొన్నారు. ఈ నెల 18న పుస్తకాన్ని విడుదల చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అంబేద్కర్‌ను కించపరిచే వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ధర్మారం ఎస్సై ఎం.బడి శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాదే సూర్యనారాయణ, పెరుక బానేష్, చొప్పదండి మల్లేశం, రెడపాక శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నెరువట్ల అభిలాష్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ అమరపెల్లి నారాయణ, రజక సంఘం అధ్యక్షుడు అర్ధవెల్లి రాము తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా

**ముస్తాబాద్, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ నేతృత్వంలో గురువారం విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' అనంతరం నిజాం పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. నిజాం, రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, తెలంగాణ చరిత్రలో ఈ రోజుకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. విమోచన దినోత్సవాన్ని గర్వంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, కరెడ్ల మల్లారెడ్డి, సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్ చిట్టినేని శ్రీనివాస్ రావు, కో-కన్వీనర్ దీటి సత్యం, ఉపసర్పంచ్ కోల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేశ్, వరి వెంకటేష్, కమిటీకారి పద్మ, హరిబాబు, పప్పుల శ్రీకాంత్, వినయ్, ప్రశాంత్, చందు, యాదగిరి, ప్రణవ్ సాయి, శ్యామ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

**చొప్పదండి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఎంతో ప్రాముఖ్యత ఉందని,ఈ రోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా "ప్రజా పాలన దినోత్సవం"గా నిర్వహిస్తోందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాల స్ఫూర్తి ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగానే నేడు ప్రజాస్వామ్య బద్ధమైన పాలన సాగుతోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా పారదర్శక పాలనను అందిస్తున్నది అన్నారు. ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను చేరవేస్తోందని, ముఖ్యంగా నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు అందేలా తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కాగా చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజనపురం చందు, మున్సిపాల్ చైర్ పర్సన్ వద్దూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్



వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,మున్సిపల్ కౌన్సిలర్ లు గుర్రం సుజీత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్, వద్దూరి అనుష శ్యామ్ సుందర్, కనుమల్ల రాజశేఖర్,సర్పంచులు కర్రె ప్రేమలత శ్రీనివాస్, చొక్కల్ల తిరుపతి, గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,నాయకులు మునిగాల చందు,ముద్దసాని రంగన్న,ఎన్నం మనోహర్,నేరుమాట్ల మల్లేశం, కొత్తూరి శంకర్,ఈర్ల స్వామి, పేరుమండ్ల రవీందర్,మావురపు రాములు, పత్తిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్,గన్ను సంతోష్ రెడ్డి, గజంగి రాములు, గడమల్ల గంగారాం,సత్తు శ్రీనివాస్,నూనె చందు, మారు తిరుపతి రెడ్డి, కొట్టె చందు,జక్కుల అనిల్ కుమార్,మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా

**ముస్తాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక శివకేశ ఆలయ ప్రాంగణంలో మనుమయ సంఘం ఆధ్వర్యంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి మంగళహారతులు సమర్పిం చారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ విశ్వకర్ములు సృష్టికి మూలమని, పురాణాల ప్రకారం దివ్య ఆయుధాలు, అద్భుత నిర్మాణాలు రూపొందించడంలో విశ్వకర్మల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. విష్ణుమూర్తి గద, ఇంద్రుని వజ్రాయుధం, అర్జునుడి గాండీవ ధనుస్సు వంటి దివ్యాయుధాలతో పాటు కుబేరుడి కోసం పుష్పక విమానాన్ని కూడా విశ్వకర్మ రూపొందించినట్లు పురాణాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. విశ్వకర్మ సమాజం కళా నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కార్య క్రమంలో మనుమయ సంఘం ముస్తాబాద్ గ్రామ అధ్యక్షుడు ఓరగంటి సత్యం చారి, ఉపాధ్యక్షుడు దుంపేట శ్రీనివాస చారి, కార్యదర్శి ఓరగంటి నరసింహ చారి, కోశాధికారి పొనగంటి బాల నర్సయ్య చారి, గౌరవ అధ్యక్షుడు పొనగంటి రఘువీరా చారి, ప్రచార కార్యకర్త సురోజుల నరేంద్ర చారి, కోడుమోజు మహేష్ చారితో పాటు మహిళా సభ్యులు పొనగంటి సత్తెమ్మ, ఉమారాణి, దుంపేట శోభ, వి. అరుణ, విజయ, సురోజుల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మొర్రాపూర్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**ముస్తాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండల్ మొర్రాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మొర్రాపూర్ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ భూక్యా రాజు నాయక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాధవత్ రవికుమార్, వార్డు సభ్యులు జెల్ల మానస, భూక్య నరహరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎర్రకుంటలో వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలించిన ఎస్ ఐ

**ఇల్లంతకుంటసెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను గురువారం స్థానిక ఎస్సై ఉపేంద్ర చారి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏం.రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఉపేంద్ర చారి మాట్లాడుతూ. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిమజ్జనం కోసం క్రేన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన మార్గంలో వీధి దీపాల ఏర్పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచేలా పారిశుద్ధ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు యువజన సంఘాలు, భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ఇల్లంతకుంట గ్రామ వి పి ఓ రాజయ్య వార్డు సభ్యులు యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్, అంతటి శ్రీకాంత్, కూనబోయిన రఘు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ ఒగ్గు రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు దాసరి శివ, నాయకులు కొట్టె వెంకన్న, ఎన్ పి డి సి ఎల్ సిబ్బంది తిరుపతి, సంజీవ్ రెడ్డి,యువజన సంఘాల నాయకులు కూనబోయిన సుధాకర్, ఒగ్గు మధు, నమ్ము, యాస నిఖిల్, గోల్కొండ నాగరాజు, నార్ల సాయి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.





# వేములవాడ పురపాలక సంఘంలో వైభవంగా 'ప్రజా పాలన దినోత్సవం'

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- రేవంత్ రెడ్డి నాయకత్వంలో చారిత్రాత్మక దినానికి సముచిత గౌరవం: చైర్మన్ పుల్కం రాజు
- నిజాం బంధనాల విముక్తికి ప్రతీక సెప్టెంబర్ 17
- ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం: పుల్కం రాజు
- ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పట్టణాభివృద్ధి, పారదర్శక పాలనే ధ్యేయంగా మున్సిపాలిటీ అడుగులు





**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా అధికారికంగా నిర్వహిస్తుండటం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం రాచరికపు బంధనాల నుంచి తెలంగాణ స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఘట్టం ప్రతీ తెలంగాణ బిడ్డకు గర్వకారణం అని తెలిపారు. నాటి విమోచన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను నేడు సముచిత రీతిలో స్మరించుకుంటున్నాం అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి పాలన అందించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోంది అన్నారు. గతంలో సరైన గుర్తింపు పొందని ఈ చారిత్రాత్మక దినానికి నేడు అధికారిక స్థాయిలో పండుగ వాతావరణం కల్పించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. ప్రజాస్వామ్య ఫలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి వరకు ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే లక్ష్యంతో 'ప్రజా పాలన' సాగుతోందని అదే బాటలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు, మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు మున్సిపాలిటీ నిరంతరం శ్రమిస్తోందన్నారు. స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గూడెంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**ముస్తాబాద్, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం సెప్టెంబర్ 17న వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.తెలంగాణ విమోచన దినోత్సవం ప్రాధాన్యతను నాయకులు, కార్యకర్తలు వివరించారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుని వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు





**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ముందుగా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పాత ఆంధ్ర బ్యాంక్ సర్కిల్లో జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతాలపన గావించారు అనంతరం నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా భీమేశ్వర ఆలయంలో కోడిమొక్కులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్కూల్ పిల్లలతో కేక్ కటింగ్ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.... ఈ సందర్భంగా పట్టణ అధ్య క్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడు తూ సనాతన ధర్మ పరిరక్షకుడు ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని అత్యున్నత స్థాయిలో నిలుపుతున్న మోడీ పుట్టిన రోజు సందర్భంగా వారికి రాజన్న భీమన్న ఆశీస్సులు ఉండాలని కోరుకున్నామని తెలిపారు.... ప్రతాప రామకృష్ణ మాట్లాడు తూ శ్రీకృష్ణుడు చెప్పినట్లుధర్మం పెడతోవ పడుతున్న ప్రతీ సంద ర్భంలో ఏ యుగంలోకానీతాను ఉద్భవిస్తానని చెప్పిన మాటల ప్రకారం మోడీ అవతరం లో యుగపురుషుడిగావచ్చాడని మేము భావిస్తున్నామని అన్నారు.... ప్రధానిమోడీఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అన్నారు ప్రపంచంలో భారతదేశాన్ని కీర్తి కిరీటం లో ఉంచేలా రాజన్న భీమన్న ఆశీస్సులు ఉండాలని కోరారు తెలంగాణ విమోచన దినోత్సవం రెండు పార్టీలు కాంగ్రెస్ టీ. ఆర్.ఎస్ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తున్నారని రానున్న రెండు ఏళ్లలో ప్రజలు బిజెపికి పట్టణ కట్టడం ఖాయం తెలంగాణ ప్రజల ఆకాంక్షల్ని తప్పకుండా బిజెపి ఆధ్వర్యంలో నెరవేరుస్తామని హితవు పలికారు....ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులూ కౌన్సిలర్ కుమ్మరి శంకర్ ముత్యం కొండ్లెపు వంగల శ్రీని వాస్ మైలారం శ్రీనివాస్ రాష్ట్ర ఎం మోర్చా కార్యదర్శి సంటి మహేష్ లీగల్ సెల్ నాయకులు రేగుల రాజ్ కుమార్ కోల కృష్ణ స్వామి సశీటి అంజిబాబు రేగుల మల్లికార్జున్ పిన్నింటి హనుమాన్లు రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం వివేక్ రెడ్డి కటకం శ్రీనివాస్ నామాల శేఖర్ గుడిసె మనోజ్ బిల్లా కృష్ణ నామాల శేఖర్ సగ్గు రాహుల్ చిక్కుడు మల్లేశం మహంకాళి శ్రీనివాస్ యస్వంత్ హరీష్ సాయి కృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినాయకుడి ఉత్సవాల్లో మతసామరస్య పరిమళం!

## - ఆదర్శనగర్‌లో సోదరభావాన్ని చాటుతున్న ముస్లిం సోదరులు

## - అన్నదానానికి బియ్యం,కిరాణా సామగ్రి వితరణ

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

కులమతాలకు అతీతంగా పండుగలు, ఉత్సవాలను కలిసి జరుపుకుంటూ సోదరభావాన్ని చాటుతున్న కరీంనగర్ ప్రజలు మరోసారి మతసామరస్యానికి అద్దం పట్టారు. ఆదర్శనగర్ జెండా చౌరస్తా అభివృద్ధి కమిటీ, విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమానికి ముస్లిం సోదరులు తమ వంతు సహకారం అందిస్తున్నారు.అన్నదానానికి అవసరమైన బియ్యం, కిరాణా సామగ్రిని స్వచ్ఛందంగా అందిస్తూ హిందూ పండుగ పట్ల తమ అభిమానాన్ని, సమాజం పట్ల తమ బాధ్యతను చాటుతున్నారు.స్వాతి చికెన్ సెంటర్ అండ్ పౌల్ట్రీ సప్లైయర్ కు చెందిన ఖాజా,మటన్ షాప్‌కు చెందిన షాన్వాజ్, రిటైర్డ్ ఎస్ఐ ఖాజా, రిటైర్డ్ ఆడిట్ ఆఫీసర్ రియాజ్ ఉద్దీన్, రిటైర్డ్ ఉద్యోగి ఇంతియాజ్ తదితరులు అన్నదాన కార్యక్రమానికి బియ్యం,కిరాణా సామగ్రిని అందిస్తున్నారు.మతం వేరైనా మానవత్వం ఒక్కటేనని,ఒకరి పండుగను మరొకరు గౌరవించుకోవడం ద్వారా సమాజంలో సోదరభావం మరింత బలపడుతుందని వారు చాటిచెప్పారు.హిందూ పండుగల్లో ముస్లిం సోదరులు,ముస్లింల పండుగల్లో హిందూ సోదరులు పరస్పరం సహకరించుకోవడం కరీంనగర్‌లో చాలా కాలంగా కొనసాగుతున్న సత్సంప్రదాయానికి నిదర్శనమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు,ఆదర్శనగర్‌లో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో ప్రతిరోజూ భక్తులకు అన్నదానం నిర్వహిస్తుండగా,ఈ సేవా కార్యక్రమంలో ముస్లిం సోదరులు భాగస్వాములు కావడం పలువురి ప్రశంసలు అందుకుంటోంది. అన్నదానం వంటి సేవా కార్యక్రమానికి అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారు



మతసామరస్యానికి,పరస్పర గౌరవానికి ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వై. సత్తయ్య, కాసర్ల ప్రభాకర్, కార్యదర్శి, నాతిని గంగాధర్, ట్రెజరర్ కోవెల అరుణ్, గణేష్ ఉత్సవ కమిటీ కార్యదర్శి కాసర్ల ప్రవీణ్, శివ, తాంద్ర వెంకటేష్, జగదీష్, నరేందర్, లవ్‌కుమార్, అభిషేక్, యుగంధర్ తదితరులు ముస్లిం సోదరుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు,

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

## - మంథని సింగిల్ విండో కార్యాలయంలో

## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని సింగిల్ విండో కార్యాలయంలో సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గురువారం





జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రజాకార్ల అరాచకాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాబు, దాసరి లక్ష్మీ మొండయ్య, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, బెజ్జంకి సదానంద్, నారమల్ల విద్యాసాగర్, కొత్త స్వప్న, పైడాకుల రాకేష్, గూడెల్లి మధు మోహన్, మోతుకూరి సాగర్, నారమల్ల చిన్నయ్యలు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**ఇల్లంతకుంటసెప్టెంబర్17(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏం రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం సమర్పించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏం రాజు మాట్లాడుతూ ప్రజాపాలన లక్ష్యాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేగుల కార్తీక్, ఎర్రోజు రవితేజ-దీపిక, మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, అంతటి శ్రీకాంత్, కొనబోయిన రఘు, పాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు కొట్టే వెంకటి, ఎర్రోజు సత్యం, ఎర్రోజు గోపాల చారి, దేవయ్య, శంకర్, కిషన్, మామిడి రాజు, దయల మహేష్, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాలు, ఆశ వర్కర్లు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలో తెలం గాణ తల్లివిగ్రహం వద్దసెప్టెంబర్ 17తెలంగాణ విమోచనా దినో త్సవం సందర్భంగా రాష్ట్ర బిజె పి పార్టీ కార్యవర్గ సభ్యుడు ఏ ర్రం.మహేష్, జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నతర్వాతసెప్టెంబర్17తెలంగాణ విమోచనదినోత్సవన్నీ అధి కారికంగాప్రభుత్వకార్యాలయా ల్లో జరుపుతామనిచెప్పి ఇప్పు డు మాట తప్పడం సరికాదని అన్నారు... ఎమ్.ఐ.ఎం పార్టీకి భయపడి కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన



దినోత్సవన్నీ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుతోందని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం జరిపేది ప్ర జాపాలన దినోత్సవం కాదని ప్రజావ్యతిరేక దినోత్సవం అని ఎద్దేవా చేశారు... దేశ ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజున సందర్బంగా రాష్ట్ర పజలుకుశు భాకాంక్షలుతెలియజేసారు. నరేంద్రమోడీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని కోరుకున్నారు. ఈకార్య క్రమంలో,బిజెపినాయకులు పాల్గొన్నారు..

# ప్రజల భద్రత, సంక్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయం - సీఐ శ్రీలత

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

ప్రజల భద్రత, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ శాంతిభద్రతలను కాపాడటమే పోలీసుల ప్రధాన ధ్యేయమని మానకొండూర్ సీఐ శ్రీలత అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మానకొండూర్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ సిబ్బంది జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీలత మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు భద్రత కల్పించడంతో పాటు వారి హక్కులను పరిరక్షిస్తూ సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ప్రజలకు పోలీసు శాఖపై నమ్మకం మరింత పెరిగేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ

## - మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్మన్ నూగిళ్ల మల్లయ్య

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నిజాం పాలనలోని హైదరాబాద్ ప్రజలకు సెప్టెంబర్ 17న అసలైన స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన అమరులందరికీ జోహార్లు అర్పించారు. ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఇతరులకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ అనంతరం పెద్దపల్లి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం, విశ్వకర్మ జయంతి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుతో కలిసి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, గౌరవ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కన్నాలలో ఉచిత దంత వైద్య శిబిరానికి స్పందన

**మంథని, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం కన్నాల గ్రామంలో శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కన్నాల గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ తనుజ ఉచిత వైద్య శిబిరం దంత వైద్య పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా టాబ్లెట్లు అందించారు. మరో వంద మందికి చికిత్స అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ తనుజ మాట్లాడుతూ ఉచితంగా దంతాలు క్లీనింగ్ రూట్ కెనాల్ గోదావరిఖని హాస్పటల్ లో అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, ఉప సర్పంచ్ గాదె దివ్య సంజీవరెడ్డి, వార్డు సభ్యుడు రామగిరి సంపత్, గ్రామ కార్యదర్శి కాశెట్టి మధుకర్, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన దినోత్సవం ఘనంగా

## - కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

## - మండల అధ్యక్షులు మానుక సత్యం

**కోనరావుపేట,సెప్టెంబర్.17 (ప్రజాజ్యోతి)**

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మానుక సత్యం, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో మరువలేని రోజని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. అలాగే తెలంగాణ స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్న ఘట్టం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి పాలన అందించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాస రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు బండ నరసయ్య యాదవ్, గొట్టె రుక్మిణి,నాయకులు ముదం ప్రదీప్, వంగపల్లి దేవరాజ్, ఎక్కలదేవి శ్రీనివాస్, చారి తాళ్లపల్లి కళ్యాణ్ , రవి ,శంకర్, మధుకర్ రెడ్డి, లింగయ్య, రవీందర్ రెడ్డి ,వినయ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి జూనియర్ కళాశాల ఇద్దరు విద్యార్థులకు ఎంబిబిఎస్ లో సీట్లు




**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి!**

ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ ఫేస్ టు ద్వారా రాష్ట్రస్థాయిలో పి బాలాజీ 1326 పి సింధు 2889 ర్యాంకులతో ఎంబిబిఎస్ సీట్లు సాధించి పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి జూనియర్ కళాశాల కీర్తి ప్రతిష్టలు ఎగరవేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ అల్లంకి శ్రీనివాస్ గారు విద్యార్థిని విద్యార్థులను ప్రశంసిం చారు. రానున్న రోజుల్లో విద్యతోపాటుగా వైద్యరంగంలో ఉత్తమ సేవలు అందించాలని వారు విద్యార్థులను అభినందించారు. గాయత్రి జూనియర్ కళాశాలలో సాధారణమైనటువంటి విద్యార్థులను అత్యున్నతమైనటువంటి వైద్య సేవలు అందించేటువంటి మహోన్నతమైన స్థాయికి తీర్చిదిద్ద గలిగామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మరియు సింధు లు మాట్లా డుతూ కళాశాలలో అధ్యాపకులు చూపించినటువంటి మెలకువలు మరియు సూచనలు వల్ల ఈరోజు ఎంబిబిఎస్ లో చక్కటి సీట్ సంపాదించాలని ఆనందం వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్ లో ర్యాంక్ సంపాదించినందుకు గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మరియు ప్రిన్సిపాల్ సురేష్ గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

విశ్వకర్మ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో విశ్వబ్రాహ్మణులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మకు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ప్రార్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాచీన కాలంలోనే నగరాలు, భవనాల నిర్మాణంలో విశ్వకర్మ తన అపూర్వమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారని అన్నారు. ఎలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని రోజుల్లోనే అద్భుతమైన నిర్మాణాలను చేపట్టిన మహానుభావుడిగా విశ్వకర్మను ప్రజలు ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు..తమ పూర్వీకుల నుంచి ఇళ్ల నిర్మాణం, చెక్క పనులు, లోహ పనులు, స్వర్ణకార వృత్తి తదితర కులవృత్తుల్లో విశ్వబ్రాహ్మణులు ప్రత్యేక నైపుణ్యాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆధునిక కాలంలో ఆర్కిటెక్ట్‌లు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినప్పటికీ, సంప్రదాయ వృత్తుల్లో వారి నైపుణ్యానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు.విశ్వకర్మ జయంతి సందర్భంగా హోమాలు, అన్నదానాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విశ్వకర్మ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులకు మంచి జరగాలని, వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి, అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు..



# ఫాజుల్‌నగర్,ఘనంగాతెలంగాణ విమోచన దినోత్సవం ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

తెలంగాణవిమోచనదినోత్సవాన్ని పురస్కరించుకుని వేముల వాడ రూరల్ మండలం ఫాజిల్ గ్రామంలో బీజేపీ గ్రామ శాఖ ఆ ధ్వర్యంలో ప్రత్యేకకార్యక్రమాలు నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుక లను జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థుల సమక్షంలో ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉపయోగకరమైన స్టేషనరీ సామగ్రితో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.తెలంగాణ విమోచన కోసం జరిగిన పోరాటాన్ని స్మరించుకుంటూ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పాత్రను, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీరులను ఆయన గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యతో పాటు ఎందరో అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.అలాగే ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని జక్కుల తిరుపతి తెలిపారు. దేశాభివృద్ధి కోసం మోదీ నాయకత్వంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా దేశం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మోదీకి శ్రీ రాజరాజేశ్వర స్వామి, శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని, ఆయన మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పోగుల రాకేష్, సీనియర్ నాయకులు బోగోజు అరుణ్, చిందం కుమార్, బూత్ అధ్యక్షుడు లక్కకుల కుమారస్వామి, గంగుల ప్రసాద్, వార్డు సభ్యులు కొండవేణి మారుతి, అవునూరి లక్ష్మణ్, ఎగుర్ల రాజు, పోగుల సత్తయ్యతో పాటు యువకులు గణేష్, భరత్, మల్లేశం, మారుతి, వేణు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





## కోనరావుపేట తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ

### - జాతీయ జెండా ఆవిష్కరించిన తహసిల్దార్ వరలక్ష్మి

**కోనరావుపేట,సెప్టెంబర్.17 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కోనరావు పేట తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తహసిల్దార్ వరలక్ష్మి, జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# వేములవాడ మార్కెట్ కమిటీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

### - జాతీయజెండాఆవిష్కరించిన రొండి రాజు

**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు. అనంతరం చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ.. "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రైతు సోదరులకు, ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్ కమిటీ నిరంతరం పనిచేస్తుంది. మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాం. ప్రజా ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధరతో పాటు, పారదర్శకమైన సేవలు అందించడానికి మా పాలకవర్గం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు, డైరెక్టర్లు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# రుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఆర్ఏ) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

## - యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ రుమటాలజిస్ట్ డాక్టర్ వి. రాజేంద్ర వర ప్రసాద్

కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)

గురువారం కరీంనగర్‌లోని యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రుమటిక్ వ్యాధులపై అవగాహన కల్పించారు.రుమటిక్ వ్యాధుల్లో 100కు పైగా రకాలు ఉన్నాయని, ఇవి ప్రధానంగా కీళ్లను ప్రభావితం చేయడంతో పాటు శరీరంలోని ఇతర భాగాలు, ముఖ్యమైన అవయవాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధులు యువత, మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు.రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఒక ఇమ్యూన్ సంబంధిత వ్యాధి అని, ఇది జీవన నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు.సాధారణంగా చేతుల్లోని చిన్న కీళ్లలో నొప్పి, వాపు, ఉదయం వేళ బిగుసుకుపోవడం వంటి లక్షణాలతో వ్యాధి ప్రారంభమవుతుందని వివరించారు. వ్యాధి ప్రారంభమైన తొలి మూడు నుంచి ఆరు నెలలు చికిత్సకు అత్యంత కీలకమైన కాలమని, ఈ సమయంలో సరైన వైద్యం అందిస్తే వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు.రుమటాయిడ్ ఆర్థరైటిస్ చికిత్సపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక వైద్య విధానాలతో ఎంతోమంది రోగులు వ్యాధిని నియంత్రించుకుంటూ సాధారణ జీవితం గడుపుతున్నారని తెలిపారు. రుమటిక్ వ్యాధులతో బాధపడేవారు పండ్లు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్‌తో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని, ప్రాసెస్ చేసిన ఆహారం, డీప్‌ఫ్రైడ్ ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.సరైన సమయంలో వ్యాధిని గుర్తించి, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో తగిన చికిత్స తీసుకోవడం ద్వారా రుమటాయిడ్ ఆర్థరైటిస్‌ను సమర్థవంతంగా నిర్వహించవచ్చని డాక్టర్ రాజేంద్ర వర ప్రసాద్ తెలిపారు. తద్వారా కీళ్లకు శాశ్వత నష్టం కలగకుండా, వ్యాధి తీవ్రతరం కాకుండా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్ సుదీర్ రెడ్డి,రాజు పొన్నాల తదితరులు పాల్గొన్నారు..



# రామచంద్రాపూర్‌లో భూ భారతి రీ-సర్వేపై అవగాహన సమావేశం

## - రైతుల భూ హక్కులకు భరోసా కల్పించడమే భూ భారతి రీ-సర్వే లక్ష్యం. ఆర్డీవో జలకుమారి

సైదాపూర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)



సైదాపూర్: మండలంలోని రామ చంద్రాపూర్ గ్రామంలో భూ భారతి రీ-సర్వే కార్యక్రమంపై రైతులు, భూ యజమానులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో జలకుమారి, ల్యాండ్ సర్వే ఏడీ కిషన్ రావు, ఎంఆర్ఓ జి. శ్రీనివాస్ తదితర అధికారులు హాజరై రీ-సర్వే ప్రక్రియపై గ్రామస్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో జలకుమారి మాట్లాడుతూ భూ భారతి రీ-సర్వే ద్వారా భూముల హద్దులు, సర్వే నంబర్లు, భూ వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి భూ యజమానులకు మరింత స్పష్టత కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రైతులు రీ-సర్వే ప్రక్రియపై ఎలాంటి అపోహలకు గురికావాల్సిన అవసరం లేదని, తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలించి పారదర్శకంగా నమోదు చేస్తారని చెప్పారు.రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, సర్వే సమయంలో అధికారులు అడిగే వివరాలను అందించి సహకరించాలని సూచించారు. రీ-సర్వే సందర్భంగా భూ యజమానులకు ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని పేర్కొన్నారు.భూమి ప్రతి రైతుకు అత్యంత విలువైన ఆస్తి అని, భూ రికార్డులు స్పష్టంగా, ఖచ్చితంగా ఉండటం భవిష్యత్తులో వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని ఆర్డీవో జలకుమారి తెలిపారు. రీ-సర్వేను రైతులందరూ సద్వినియోగం చేసుకుని అధికారులకు సహకరించాలని ఆమె కోరారు.సమావేశంలో ల్యాండ్ సర్వే ఏడీ కిషన్ రావు, ఎంఆర్ఓ జి. శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పి. రవీందర్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజ్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్ మహమ్మద్ మజీద్ హుస్సేన్, ల్యాండ్ సర్వే డీఐ రత్నం, మండల సర్వేయర్ మనోజ్ రావు, ఆర్ ఐ.రవి, జిపిఓ లీల,కార్యదర్శి హరీష్, గ్రామస్తులు. ఆకుల రమేష్, బొల్లం సమ్మయ్య, సుంకరి రవి, గూళ్ల రఘు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నపేటలో బాలికల జోనల్ స్థాయి క్రీడా పోటీలు

పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అప్పన్నపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం బాలికల జోనల్ స్థాయి వాలీబాల్, కోకో, కబడ్డీ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. పెద్దపల్లి, ధర్మారం, కాల్వ శ్రీరాంపూర్, కమాన్‌పూర్ మండలాలకు చెందిన పాఠశాలల బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఆయా మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కార్యక్రమానికి హాజరయ్యారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలి

ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి సురేందర్ కుమార్ మాట్లాడుతూ అప్పన్నపేట పాఠశాలలో జోనల్ స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పెద్దపల్లి జిల్లా పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు.గ్రామ సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ తమ గ్రామంలో బాలికల జోనల్ స్థాయి పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అప్పన్నపేట పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ ఏ. సురేష్, పీఏసీఎస్ చైర్మన్ చింతపండు సంపత్, జిల్లా ఆడిట్ అధికారి ఎం. మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన బాలికలకు బహుమతులు అందజేశారు.



# కన్నాల జడ్పీహెచ్ఎస్ లో విద్యార్థులకు చెత్త వేరు చేసే విధానంపై అవగాహన

**మంథని, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం కన్నాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఘన ద్రవ, నాలుగు రకాల చెత్త వేరు చేసే విధానం గురించి గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గుడిసే గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఇండ్లలో తడి పొడి చెత్త వేరు చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదే దివ్య సంజీవరెడ్డి, వార్డు సభ్యులు రామగిరి సంపత్, పంచాయతీ కార్యదర్శి కాశెట్టి మధుకర్, సైన్స్ టీచర్ రాధిక, ఉపాధ్యాయులు సంపత్, వెంకన్న, రాజు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..

## విశ్వబ్రాహ్మణుల ఐక్యత,అభివృద్ధికి కృషి చేయాలి..

**ముత్తారం,సెప్టెంబర్,17 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను ముత్తారం విశ్వబ్రాహ్మణ గ్రామకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జెండాను ఆవిష్కరించి, విశ్వకర్మ భగవాన్‌ను స్మరించుకుంటూ విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, ఉపసర్పంచ్ అమ్ము రజిత-శ్రీనివాస్, ముత్తారం మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షులు కుక్కల చంద్రమౌళి,ఆరో వార్డు సభ్యురాలు మల్యాల లక్ష్మి-దేవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విశ్వకర్మ భగవాన్‌ను స్మరించుకుంటూ విశ్వబ్రాహ్మణులకు విశ్వకర్మ జయంతి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విశ్వకర్మ భగవాన్‌ను స్మరించుకుంటూ విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల వృత్తి నైపుణ్యాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. విశ్వబ్రాహ్మణుల ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,ఉపసర్పంచ్ అమ్ము రజిత-శ్రీనివాస్,మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షులు కుక్కల చంద్రమౌళి,ఆరో వార్డు సభ్యురాలు మల్యాల లక్ష్మి-దేవేందర్‌లను



ముత్తారం విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ అధ్యక్షులు కాశివోజ్జుల తిరుపతి చారి,గౌరవ అధ్యక్షులు బసవత్తుల రమేష్ చారి,సంఘ సభ్యులు అలువోజు రవీందర్ చారి,అలువోజు సంపత్ చారి,కాశివోజ్జుల వీరచారి,అలువోజు మల్లయ్య చారి,అలువోజు మహేందర్ చారి,అలువోజు సుధాకర్ చారి, రామగిరి సంతోషం, విజయ గిరి శ్రీనివాస్, అలువోజు రాజు చారి, అలువోజు రాకేష్ చారి, విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు

- డెంగ్యూ, మలేరియా నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 17: ప్రజా జ్యోతి**

కాలానుగుణంగా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో వైద్య శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.



### పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, రహదారులు, నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను తొలగించాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. కాలానుగుణ వ్యాధుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.

### ఆసుపత్రుల్లో మందుల కొరత ఉండొద్దు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షా కిట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, వాటి లభ్యతను అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ప్రసవ సమయం సమీపిస్తున్న గర్భిణులను ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సమయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

### టీబీ, ఎన్‌సీడీపై పర్యవేక్షణ

ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన అధిక రక్తపోటు, మధుమేహ బాధితులకు క్రమం తప్పకుండా మందులు అందేలా చూడాలని తెలిపారు. టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి పరీక్షలు నిర్వహించడంతో పాటు, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో చికిత్స అందించాలని సూచించారు. హెచ్ఐవీ నివారణ, పరీక్షలు, వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# ఇల్లందకుంటలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

- ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**ఇల్లందకుంట, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట గరుడ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో, దేశ సేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు. బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు, జిల్లా నాయకులు కంకణాల రవీందర్ రెడ్డి, ఇంగిలే ప్రభాకర్ రావు, రావుల విజయ్ బాబు, చింతల ఐలయ్య, ఉప్పు దుర్గయ్య, తాళ్ల పాపిరెడ్డి, ఆసాల సుధాకర్, ఏనుగు సురేందర్ రెడ్డి, మురహరి గోపాల్, గడ్డి మహేష్, జంగం సమ్మయ్య, గురుకుంట్ల సంజీవ్, వడ్లకొండ జలపతి, కోడం నవీన్, తిప్పరబోయిన సమ్మయ్య, కోడం భరత్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ లేక అవస్థలు పడుతున్నాం....

## - లో ఓల్టేజితో సతమతమవుతున్నాం....

## - సమస్యలు త్వరగా పరిష్కరించండి...

**రామడుగు, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

వర్షాకాలం వస్తుందంటే చాలు మా కాలనీలో డ్రైనేజీలు లేక వర్షపు నీరు ఇండ్లల్లో చేరి రోగాల బారిన పడుతున్నామని రెండో వార్డు ప్రజలు గురువారం సర్పంచ్ ఎడవల్లి వనజ-నరేందర్ రెడ్డి కి బేడ బుడగ జంగం యూత్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చి ఎన్ని సంవత్సరాలు అవుతున్న మా కాలనీలో డ్రైనేజీ లేక నానా అవస్థలు పడుతున్నామని తెలిపారు. అలాగే ఉదయం లో వోల్టేజీ సమస్యతో మోటార్లు కాలిపోతున్నాయని పలుమార్లు విద్యుత్ అధికారులకు సమస్య తెలిపిన పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా తమరి ద్వారా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ పురాణం రమేష్, వైస్ ప్రెసిడెంట్ అనిల్, కుల పెద్దలు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ శానిటేషన్ విభాగంలో అవినీతి ఆరోపణలు

- రూ.32 లక్షల వ్యవహారంలో రికవరీ ఎక్కడ?

- చెత్త బండ్లు, డీజిల్, బ్లీచింగ్ పౌడర్ కొనుగోళ్లలో అక్రమాలంటూ కౌన్సిలర్ల ఆరోపణలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

జమ్మికుంట మున్సిపాలిటీలోని శానిటేషన్ విభాగంలో అవినీతి, నిధుల దుర్వినియోగం జరుగు తోందని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు ఆరోపించారు. గురు వారం పాత మున్సిపల్ కార్యా లయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు ఒగ్గు రమేష్, పాతకాల మౌనిక అనిల్, యాట్ల సునీత అశోక్, శ్రీపతి స్వర్ణలత నరేష్ తదితరులు మాట్లాడారు.గతంలో శానిటేషన్ విభాగంలో సుమారు రూ.32 లక్షల అవినీతి జరిగినట్లు ఆరోపణలు వెలువడగా, ఒక ఉద్యోగిని డిస్మిస్ చేసి, మరో ఏడుగురిపై క్రమశిక్షణ చర్యలకు నోటీసులు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు నిధుల రికవరీ జరగలేదని కౌన్సిలర్లు తెలిపారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యుల నుంచి నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

**చెత్త బండ్ల వినియోగంపై ప్రశ్నలు**

మున్సిపాలిటీలో 27 చెత్త తరలింపు బండ్లు, 7 ట్రాక్టర్లు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించడం లేదని కౌన్సిలర్లు ఆరోపించారు. పూర్తి స్థాయిలో ఉపయోగపడని బండ్లకు కొత్త టైర్లు బిగించడం ద్వారా నిధులను దుర్వినియోగం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.అలాగే డీజిల్ వినియోగం, బ్లీచింగ్ పౌడర్ కొనుగోళ్లు, గడ్డి మందు తదితర అంశాల్లోనూ అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. శానిటేషన్ విభాగంలో జరుగుతున్న వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.

**పాత కార్యాలయానికి తాళం ఎందుకు?**

శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్‌పై రెండు రోజుల క్రితం కౌన్సిలర్లు శ్రీపతి స్వర్ణలత, నరేష్ విలేకరుల సమావేశం నిర్వహించారని, అనంతరం సంబంధిత సామగ్రిని రాత్రికి రాత్రే బయటకు తరలించారని వారు ఆరోపించారు. ఈ వ్యవహారాలు బయటకు రాకుండా పాత మున్సిపల్ కార్యాలయానికి తాళం వేసి ఎవరూ లోపలికి రాకుండా చేస్తున్నారని కౌన్సిలర్లు పేర్కొన్నారు.గురువారం ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించగా శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్‌ను పిలిపించి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా తాను తన ఇష్టానుసారం తాళం వేస్తానని, చైర్మన్ చెప్పడంతోనే తాళం వేశానని రమేష్ చెప్పడంతో పాటు, తమపై ఎస్సీ, ఎస్టీ కేసు పెడతానంటూ బెదిరించారని కౌన్సిలర్లు ఆరోపించారు. ఈ విషయంపై కమిషనర్ మౌనం వహించారని వారు పేర్కొన్నారు.

**ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

జమ్మికుంట మున్సిపాలిటీ శానిటేషన్ విభాగంలో జరుగుతున్నట్లు తాము ఆరోపిస్తున్న అవినీతి, నిధుల దుర్వినియోగంపై త్వరలోనే సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని కౌన్సిలర్లు తెలిపారు. సమగ్ర విచారణ జరిపి అక్రమాలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు మాచర్ల రాజు, పొనగంటి విష్ణు, ఎగిత సుజాత అశోక్, యట్ల సునీత అశోక్ కుతాడి తిరుపతి, దిడ్డి కోమల, దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## మర్రిమడ్ల గ్రామంలో ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**కోనరావుపేట,సెప్టెంబర్.17 (ప్రజాజ్యోతి)**

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈరోజు మర్రిమడ్ల గ్రామంలో బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రేణుక, కుమ్మరి దిలీప్, పుల్కామ్ ప్రశాంత్, శ్రీగదా వేణు తదితరులు పాల్గొన్నారు.



## మినీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపాన మినీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి వాతపడ్డారు. గురువారం మినీ బస్సు, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూరు గ్రామానికి చెందిన మోరి శంకర్ మృతి చెందాడు. తన కూతురి ని బస్టాండ్ నుంచి తీసుకెళ్లేందుకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. బైక్‌లో లభించిన లైసెన్స్ ఆధారంగా మానకొండూరు మండలం ఉటూరు వాసిగా పోలీసులు గుర్తించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి విచారణ చేపట్టారు.



ప్రజాజ్యోతి

శుక్రవారం 18 సెప్టెంబర్ 2026

## పుట్టపాకలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం పుట్టపాక గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొత్త శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సర్పంచ్ కన్నూరి రాజబాపు అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మా ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. గత ప్రభుత్వాలు రేషన్ దారులకు దొడ్డు బియ్యం అందించేవని, ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్క రేషన్ దారుడికి సన్న బియ్యం ఇస్తుందని అన్నారు. అంతే కాగుండా ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రతిష్ఠాత్మకంగా ఈ స్మార్డ్ కార్డుల కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల శ్రావణ్ కుమార్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వెల్జిపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**ఇల్లంతకుంటసెప్టెంబర్17(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపురం గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించిన భూమిని గురువారం రోజు ఇల్లంతకుంట తహసీల్దార్ సురేష్ స్థానిక సర్పంచ్ తో కలిసి స్థలాన్ని పరిశీలించి కొలతలు వేశారు. ప్రభుత్వ భూమి లభ్యత, రోడ్డు సౌకర్యం, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారంగా సబ్ స్టేషన్ గ్రామానికి అత్యవసరమని, గత ఆరు నెలల క్రితం గ్రామపంచాయతీ పాలకవర్గం కాంగ్రెస్ నాయకులు మానకొండూరు శాసనసభ్యులు, ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకుపోగా తక్షణమే స్పందించి వెల్జిపురం గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరుకు విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ ఐ రఘు , జి పి ఓ రమేష్ , సబ్ స్టేషన్ ఏ ఇ లు నగేష్ , నవీన్ , లైన్ ఇన్స్పెక్టర్ రాజేశం , లైన్ మెన్ కనకయ్య , అసిస్టెంట్ హెల్పర్ నరేష్ , గ్రామ పంచాయతీ సిబ్బంది కిషోర్ మరియు ఒరెం భార్గవ్ రెడ్డి వేములవాడ రమణాచారి రెవెన్యూ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతోంది...... కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ పద్మావతి .....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**



ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రాలలో వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతోంది అని ఆదిశగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయనీ ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి తమవంతుగా కృషి చేయాలని అప్పుడే మంచి విద్య, ఆరోగ్యం, ఉపాధి , ఆదాయం, భద్రత, సమానావకాశాలు లభిస్తూ ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా, పర్యావరణ పరంగా బలమైన దేశంగా భారత్ ఎదుగుతుందనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి అన్నారు.తేది 17 సెప్టెంబర్ 2026న యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వికసిత భారత్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం కోసం ఉద్యమం చేసి ఎంతోమంది త్యాగం చేసారని, మరిచిపోవద్దనీ , తెలంగాణ అభివృద్ధిలో ముందుకు సాగుతోంది అని ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం కళాశాలలో చెత్త చెదారం తొలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి , అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుముల రవిచంద్ర, అగోలం గౌతమీ, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శిక్షణ కార్యక్రమం





**గంగాధర సెప్టెంబర్ 17: (ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఉద్యాన శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో గంగాధర మండలం లోని రైతు వేదికలో గురువారం రైతులకు పంట మార్పిడి, కూరగాయల పెంపకం, ఆయిల్ పామ్ పంటపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త వేణుగోపాల్ పాల్గొన్నారు. కూరగాయల పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలను రైతులకు వేణుగోపాల్ వివరించారు. మునగ, బొప్పాయి వంటి తోటలను సాగు చేస్తే తక్కువ సమయంలోనే అధిక ఆదాయాన్ని పొందవచ్చని, బంతి, గులాబీ, లిల్లీ వంటి పూలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, కనీసం 10 గుంటల విస్తీర్ణంలోనైనా సాగు చేయాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని మాట్లాడుతూ ..వరికి ప్రత్యామ్నాయంగా ఇతర ఉద్యాన పంటలు సాగు చేయాలని, ఆయిల్ పామ్ తో అధిక ఆదాయం లభిస్తుందని,వరి సన్న రకాలు సాగు చేసిన రైతులు ఏఈఓ లేదా డీలర్ వద్ద నమోదు చేసుకోగలరని సూచించారు. వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ .. రైతులు అవకాడో, ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయాన్నిచ్చే పంటలు సాగు చేయాలని సూచించారు ఉద్యాన అధికారి కె.స్వాతి మాట్లాడుతూ.. రైతులు వరికి ప్రత్యామ్నాయంగా పండ్ల తోటలు,కూరగాయలు, పూల తోటలు, ఆయిల్ పంటలు సాగు చేయాలని వాటిని ప్రోత్సహించడానికి ప్రభుత్వము వివిధ సబ్సిడీలు రైతులకు అందజేస్తుందని వివరించారు. 70-90% సబ్సిడీ పై డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె. స్వాతి, ఏఈఓ లు , హెచ్ఈఓ ప్రభాకర్, ఆత్మ బిటీఎం స్రవంతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ విజయ రఘునందన్ రావు కి నివాళులు అర్పించిన గ్రామస్థులు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)**

చిన్న బోనాల, పదవ వార్డ్ కౌన్సిలర్ బోల్గం వైష్ణవి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో లో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పదవవార్డు చిన్న బోనాల గ్రామంలో కెప్టెన్ విజయ రఘునందన్ రావు వర్ధంతిని జరుపుకొని, నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 1965వ స లో ఇండో- పాక్ ల మధ్య జరిగిన భీకర యుద్ధంలో కెప్టెన్ విజయ రఘునందన్ రావు భరతమాత ఒడిలో నేలకొరిగాడు. ఆయన అమృత్వాన్ని గుర్తించిన ఢిల్లీ పీఠం తెలంగాణ తొలి వీర చక్ర అవార్డును అందించి ఆయనను అభినందించింది. కెప్టెన్ గారి చివరి కోరికగా తన పుట్టినటువంటి మన చిన్న బోనాల గ్రామానికి 24 గంటల విద్యుత్ సరఫరాను ఆనాటి భారత ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు.



# మంథని పట్టణ అభివృద్దే మంత్రి శ్రీధర్ బాబు ధ్యేయం

## - రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

**మంథని, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**





మంథని పట్టణ అభివృద్దే మంత్రి శ్రీధర్ బాబు ధ్యేయమని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మంథని పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో నష్టపోతున్న వారిని సంప్రదించి పనులు ముందుకు తీసుకెళ్లాలని తమకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ పక్షపాత వైఖరి అవలంబించవద్దని మంత్రి శ్రీధర్ బాబు సూచించినట్లు తెలిపారు. మూల మలుపుల వద్ద అలాగే నాలుగు రోడ్లు కలిసే ప్రాంతం విస్తారంగా ఉండాలని ప్రణాళికలను రూపొందించినట్లు వివరించారు. గతంలో రోడ్లు చిన్నగా ఉండడంతో రోడ్డు పక్కనే కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం మూలంగా అనేక ప్రమాదాలు జరిగేవి. ప్రస్తుతం జరుగుతున్న విస్తరణ పనుల్లో అవసరం అయిన చోట్ల నూతన స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు, స్థానికులు మహావాది విజయ్ కుమార్, రంగి అమర్నాథ్, జక్కం రంజిత్ లు పాల్గొన్నారు.

**- ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్**

మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రధానంగా పేద, సామాన్య ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్, పాలక వర్గ సభ్యులు పెంటరి రాజు పాల్గొన్నారు.

# డయల్-112 కాల్స్‌పై తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలి

## - 23న జరిగే గణేష్ శోభాయాత్రకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి.

## - నిర్దేశిత సమయానికి నిమజ్జనం పూర్తయ్యేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలి.

## - వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.డయల్-112కు వచ్చే కాల్స్‌పై అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి, వీలైనంత త్వరగా సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు చట్ట పరిధిలో సహాయం అందించాలని ఆదేశించారు.నేరాల నియంత్రణలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, బ్లూకోల్ట్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, పాత నేరస్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.ఈనెల 23న నిర్వహించనున్న గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.గణేష్ ఉత్సవ నిర్వాహకులతో సమన్వయం చేసుకుని శోభాయాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ మరియు నిర్దేశించిన సమయానికి నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా తదితర అంశాలపై ముందస్తుగా అవగాహన కల్పించాలని సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోషల్ మీడియా పై నిఘా కఠినతరం చేయాలని, నిబంధనలు ఉల్లంఘించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేల పోస్టులు పెట్టె వారిపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, అనుమతి లేకుండా డీజేలు వినియోగిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్పీ వెంట డీఎస్పీలు శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు, సీఐలు వీర ప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు ప్రేమానందం, శ్రీనివాస్, రాహుల్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్, పారిశుద్ధ్యంపై సాయికిరణ్ ప్రత్యేక దృష్టి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి):**

పట్టణంలోని ఆరో వార్డులో ఎస్ఐఆర్-2 ప్రక్రియతో పాటు పారిశుద్ధ్య పనులను కౌన్సిలర్ బాకం సాయికిరణ్ గురువారం పరిశీలి ంచారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్-2 ప్రక్రియను కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రదీప్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు, జీపీఓలకు పలు సూచనలు చేశారు. వార్డులో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు ఫోన్ చేసి అవసరమైన పత్రాలు, వివరాలను సేకరించి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని సూచించారు.అనంతరం వార్డులోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీలు, రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించి వార్డును క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శంకర్, బీఎల్ఓ సరోజినీదేవి, జీపీఓలు మహేందర్‌రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మామిడిపల్లి శ్రీకాంత్, కొండ్ర ప్రణయ్, ఆరేపల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించిన బీజేపీ శ్రేణులు

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 17: (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ పట్టణ, మండల బీజేపీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవంతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అధ్యక్షతన పూసల రోడ్డులోని ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద భారతమాత చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు హాజరై మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న నిజాం, రజాకార్ల పాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం పోరాడిన త్యాగమూర్తులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా సుల్తానాబాద్ రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మీస అర్జున్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్‌యాదవ్ తదితరులు కేక్ కట్ చేసి మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సాయంత్రం ప్రతి ఇంటి ముందు 'ఆశీస్సుల దీపం' వెలిగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ లంక శంకర్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి వేగోలం శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చాతరాజు రమేష్, కౌన్సిలర్ సమత కుమార్, చిట్టవేణి సదయ్య, ఎల్లంకి రాజన్న, గుర్ల వెంకటేష్, గజబింకర్ పవన్, ఎనగందుల సతీష్, బుసారపు సంపత్, పల్లె తిరుపతి, ఇనుగుల శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, పోచంపల్లి ఈశ్వర్, దేశెట్టి సాయికుమార్‌తో పాటు మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్ మేకల కార్తీక్‌యాదవ్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లత, మండల ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్‌రావు, కొల్లూరి సంతోష్‌కుమార్, కిసాన్ మోర్చా నాయకుడు మెండే శంకరయ్య, యువ మోర్చా అధ్యక్షుడు కొమ్మిడి రాజేందర్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# రైస్ మిల్లు కార్మికుల ఉపాధిని కాపాడాలి

## - సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

రైస్ మిల్లు యజమానులు చేపట్టిన సమ్మెను విరమింపజేసి పరిశ్రమలను నడిపించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. రైస్ మిల్లు కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరుతూ గురువారం సుల్తానాబాద్ శాస్త్రినగర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా చేపట్టారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు రెండు లక్షల మంది, పెద్దపల్లి జిల్లాలో ఎనిమిది వేల కుటుంబాలు రైస్ మిల్లు పరిశ్రమపై ప్రత్యక్షంగా ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. గుమస్తాలు, ఆపరేటర్లు, మహిళా కూలీలు, లారీ డ్రైవర్లు, హమాలీలు తదితరులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. బెంగాల్, బీహార్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు.రైస్ మిల్లు యజమానుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను విరమింప జేయాలని కోరారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల హయాంలో రైస్ మిల్లు యజమానులకు సంబంధించిన సుమారు రూ.9 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమను కొనసాగించేలా సమస్యలను పరిష్కరించి కార్మికుల ఉపాధికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, మండల కో-కన్వీనర్ మాతంగి రాజమల్లు, రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌపుండ్ల బ్రహ్మాచారి, వీరగోని కిరణ్‌గౌడ్, బండారి స్వామి, బచ్చన్‌దేవ్, లింగయ్య, సది, మహేష్, శీను, మహేందర్, విలాస్, శంకరయ్య, రమేష్, ఓదెలు, కుమార్, సంపత్, ప్రభాకర్, ఎల్లయ్య, రవీందర్, రాజు, బెల్లం సంపత్, విజయ్‌యాదవ్, జగదీష్, ముఖేష్, వకీల్, మస్తాన్, ఐలయ్య, భగవాన్, పేగడ కిషన్, దేవశంకర్, ప్రశాంత్, రాజేష్, అనిల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను స్మరించుకుందాం

## - సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం:

## - సి పి ఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగిస్తూ సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు.ముకుందలాల్ మిశ్రా భవన్‌లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19461951 మధ్య సాగిన తెలంగాణ రైతాంగ పోరాటం భూస్వాములు, దొరలు, జాగీర్దారులు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా జరిగిన ప్రజా ఉద్యమమన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి యోధుల పోరాటాలు ఉద్యమానికి స్ఫూర్తినిచ్చాయన్నారు.సాయుధ పోరాటాన్ని హిందూముస్లిం ఘర్షణగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాల వక్రీకరణేనని విమర్శించారు. భూ సమస్య, రైతుల గిట్టుబాటు ధర, ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉద్యోగాలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వర్ణ వెంకటరెడ్డి, ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, జి. రాజేశం, డి. నరేష్ పటేల్, కోనేటి నాగమణి, రాయకంటి శ్రీనివాస్, శివకుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.





# మోదీ జన్మదినం సందర్భంగా ఆశీర్వాద దీపం

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ గురువారం తన నివాస ఆవరణలో ఆశీర్వాద దీపం వెలిగించారు. మోదీ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవిస్తూ దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సుపరిపాలన కోసం మోదీ నాయకత్వంలో భారత్ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణానికి కృషి చేస్తున్న ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా -నిర్వహణ మోడీ జన్మదిన వేడుకలు

**- కోనరావుపేటలో బీజేపీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్**

**కోనరావుపేట,సెప్టెంబర్.17 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించరు. అలాగే మన ప్రియతమ నేత, దేశ ప్రధాని  నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. దేశాభివృద్ధి కోసం మోడీ నాయకత్వంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రస్తావిస్తూ లక్ష సాధన దిశగా దేశం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మోడీకి శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని ఆయన మరింతకాలం ప్రజలకు సేవ చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, అజ్మీర తండా సర్పంచ్ అజ్మీర జయరాం, మండల ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్ గౌడ్,ఎక్కల దేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరిశరములు, సోషల్ మీడియా మండల కన్వీనర్ లంబ వేణు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారూ.




# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి:)**

ఎల్లారెడ్డిపేట పట్టణంలోని ఓం గాయత్రి స్వర్ణకార సంఘ భవనంలో విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలను స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు గాద అశోక్ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడిని స్మరించుకుంటూ సభ్యులు భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలు నిర్వహించారు. స్వర్ణకార సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పాలోజి సతీష్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజి ప్రవీణ్, కోశాధికారి పాలోజి సంతోష్, గౌరవ సభ్యులు గాద రమేష్, గాద ధర్మచారి, శ్రీరామోజి సత్యనారాయణ, చిన్నోజు పురుషోత్తం, మరిపెల్లి వేణు, గాద కిషన్, గాద సంతోష్, శ్రీరామోజి శేఖర్, శ్రీరామోజి శ్రీనివాస్, ఎర్రవెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మంథని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం వేడుకలు

**మంథని, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం పురస్కరించుకుని గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజల భాగస్వామ్యం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో మంథని మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి, రాబోయే ఒక సంవత్సరంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే మంథని పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో మరియు



పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని చైర్మన్ అన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి, ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహితమైన వస్తువులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, పెంటరి రాజు, వేముల లక్ష్మి, ఎల్లెంకి వంశీధర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణం లో ఉత్సవాలను జరుపుకోవాలి

**- కరీంనగర్ సిపి గౌస్ ఆలం. - రామడుగులో వినాయక మండపాలను సందర్శించిన...**

**రామడుగు, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

శాంతియుత వాతావరణం లో ఉత్సవాలను జరుపుకోవాలని కరీంనగర్ సీపీ గౌస్ అలాం అన్నారు.రామడుగు మండల కేంద్రం లోని యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన మండపాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సందర్శించారు. ఈ సందర్భంగా సిపి గౌస్ ఆలం తో పాటు రిటైర్డ్ ఆర్డీవో మహేశ్వర్ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి తో పాటు పలువురిని గ్రామ సర్పంచ్ మొయిజ్ యూత్ సభ్యులు ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కొబ్బరికాయలు కొట్టి ఘనంగా పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా సిపి గౌస్ ఆలం  మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ద్యావ అనంతరెడ్డి రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ సీఐ ప్రదీప్ కుమార్ చొప్పదండి రామడుగు ఎస్ఐలు నరేష్ రెడ్డి రాజు మండపాల నిర్వాహకులు గ్రామస్తులు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# రోస్టర్ విధానంపై ప్రభుత్వానికి వినతిపత్రాలు అందించాలి

**- కోనరావుపేటలో మాల మహానాడు అత్యవసర సమావేశం**

**కోనరావుపేట, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండల మాల మహానాడు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మందాల శ్రీనివాస్ నేతృత్వంలో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు తుంగ శివరాజ్, జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల కమలాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోస్టర్ విధానంలో మాలలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సంఘ సభ్యులంతా ఐక్యంగా కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ నెల 21న అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో రోస్టర్ విధానానికి సంబంధించిన సమస్యలపై వినతిపత్రాలు సమర్పించాలని సూచించారు. అలాగే జిల్లా కేంద్రంలో నిర్వహించే అన్ని సమావేశాలకు సంఘ సభ్యులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల సుధాకర్, కార్యదర్శి కులేరి బాబు, ఉపాధ్యక్షుడు మాదాసు భూమయ్య, సంయుక్త కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎరవెల్లి ప్రసాద్, పులి రాజు, కోశాధికారి కులేరి చంద్రయ్య, మాల యూత్ అధ్యక్షుడు మాసం జనార్దన్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం

**ధర్మారం, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):**



ధర్మారం మండలం చింతలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు సమతుల్య ఆహారం, విటమిన్లు, ప్రోటీన్లు, ఇతర పోషకాలు కలిగిన ఆహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. గుడ్లు, పాలు, పప్పుధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు, ఆకుకూరలు, కూరగాయలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర రజిత వెంకటేశం, కార్యదర్శి వేముల ప్రకాశ్, వార్డు సభ్యులు కుమారస్వామి, బుర్ర లత, కాంపెల్లి శంకరమ్మ, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, రచన, రమాదేవి, పుష్పలతతో పాటు తల్లులు పాల్గొన్నారు.

# రేణికుంట పాఠశాలలో దుస్తులు పంపిణి చేసిన సర్పంచ్ అంజనేయులు

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందించడంతో పాటు పాఠశాల పట్ల ఆసక్తి, క్రమశిక్షణ పెంచేందుకు ఏకరూప దుస్తులు ఎంతోఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన సహకారం అందించేందుకు గ్రామ పంచాయతీ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు కొర్రీ వంశీ కనపర్తి చంద్రశేఖర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పత్తిపాకలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**ధర్మారం, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):**

మండలంలోని పత్తిపాక గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ పార్వతి పరమేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజార్చనలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పత్తిపాకకు తరలివచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులతో సందడి నెలకొంది. విశ్వకర్మ జయంతి ప్రాధాన్యతను పలువురు వివరించారు. విశ్వకర్మ వృత్తులను కొనసాగిస్తున్న కార్మికులు, కులవృత్తిదారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అప్పు విషయంలో అవమానం.. వ్యక్తి ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

అప్పు విషయంలో అవమానానికి గురై తీవ్ర మనోవేదనతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుళ్ళలో గురువారం చోటుచేసుకుంది. రూరల్ సీఐ అనుముల నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఇరుకుళ్ళ గ్రామానికి చెందిన బిజిలి రాజయ్య (45) రెండేళ్ల క్రితం కుమార్తె వివాహం కోసం గర్రేపల్లికి చెందిన బిజిలి మల్లయ్య వద్ద రూ.లక్ష అప్పు తీసుకున్నాడు. అప్పు చెల్లింపులో ఆలస్యం కావడంతో పంచాయితీ నిర్వహించి రూ.65 వేల బకాయిని నాలుగు నెలల్లో చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. అయితే ఈ విషయంలో మల్లయ్య తనను అవమానకరంగా ఇబ్బంది పెడతానని బెదిరించడంతో రాజయ్య తీవ్ర మనోవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. మరుసటి రోజు ఇంట్లో రాజయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మల్లయ్య కారణంగానే తన భర్త మృతి చెందాడని మృతుడి భార్య రమ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ తెలిపారు.



# నూతన ఎక్సైజ్ సీఐకి శుభాకాంక్షలు

**సుల్తానాబాద్, సెప్టెంబరు 17: (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ నూతన ఎక్సైజ్ సీఐగా బదిలీపై వచ్చిన రూపా రెడ్డిని సింగిల్‌విండో డైరెక్టర్ భూషణ వేణి రాజాగౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ రూపా రెడ్డికి పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# సీపీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. సీపీవో కార్యాలయంలో అదనపు డీసీపీ వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ప్రజాస్వామిక భారత సమాఖ్యలో అంతర్భాగమైన చారిత్రక సందర్భాన్ని స్మరించుకుంటూ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, చట్టబద్ధ పాలన, శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల ప్రధాన బాధ్యతలని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర న్యాయం అందేలా పారదర్శకంగా, మరింత సమర్థవంతమైన పోలీసు సేవలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, పరిపాలనా అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

## - కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో రెడ్డి సంఘం ఫిర్యాదు

**కోనరావుపేట, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పై కోనరావుపేట రెడ్డి సంఘం నాయకులు గురువారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న రెడ్లను ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, దీనివల్ల తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ సామాజిక వర్గాన్ని కించపరిచేలా మాట్లాడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని రెడ్డి సంఘం సభ్యులు పోలీసులను కోరారు. సామాజిక మాధ్యమాల్లో, బహిరంగంగా రెడ్లపై చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు రాస రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మధుకర్ రెడ్డి, రాంరెడ్డి, కిషన్ రెడ్డి, రణధీర్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మొలంగూర్ బస్టాండ్ లో వినూత్నంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు.

## లక్కీ డ్రా లో చార్జింగ్ బండి (జు-దీఐనివ) టోకెన్ గా భక్తుల్లో ఉత్కంఠ

**శంకరపట్నం. సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో (మొలంగూర్): మొలంగూర్ బస్టాండ్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈసారి వినూత్నంగా, ఆకర్షణీయంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా బస్టాండ్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి మండపం ఏర్పాటు చేసి 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు, అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణ:**

భక్తులను ఆకర్షించేందుకు, ఉత్సవాలను మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు నిర్వాహకులు లక్కీ డ్రా లాటరీ టోకెన్ గా ఒక చార్జింగ్ బండి ( జు-దీఐనివ)ను బహుమతిగా ప్రకటించారు. గణేష్ ఉత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి 200 రూపాయలకు ఒక టోకెన్ ఇస్తున్నాం. నవరాత్రుల చివరి రోజున లాటరీ తీసి విజేతకు చార్జింగ్ బండిని బహుమతిగా అందజేస్తాం అని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వినూత్న ఆలోచనతో మొలంగూర్ బస్టాండ్ వద్ద భక్తుల రద్దీ పెరిగింది. చిన్నపిల్లలు, యువకులు బండి ఎవరికి వస్తుందా అని



ఆసక్తిగ ఎదురుచూస్తున్నారు.

**టోకెన్ వివరాలు:**

టోకెన్ ధర: రూ.200 డ్రా తేదీ: గణేష్ నిమజ్జనం రోజు బండి విలువ: సుమారు రూ. 40,000 ఉత్సవ కమిటీ సభ్యులు (గాజుల మహేష్ గౌడ్. గ్రాజూ చైర్మన్ ) ఉప సర్పంచ్ దండు రాజేష్ గాజుల రాజు చీకట్ల సతీష్ తుమ్మ అవినాష్ చీకట్ల ప్రవీణ్ నరేష్ దండు శీను గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు.

# చెత్తను వేరు చేద్దాం.. పత్తిపాకను పరిశుభ్రంగా తీర్చిదిద్దుదాం

## - సర్పంచ్ మందాల శ్రావణి హరీష్

**ధర్మారం, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాలుగు రకాల చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు ఎంపీడబ్ల్యూ సిబ్బందికి అందించాలని విద్యార్థులకు వివరించారు. తడి, పొడి తదితర చెత్తను వేరు చేయడం ద్వారా గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరచవచ్చని తెలిపారు. పత్తిపాక గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించి చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ నాయకులు

## - ఎస్సై శ్రీకాంత్ కు శాలువాతో సన్మానం

**ధర్మారం, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ధర్మారం ఎస్ఐ ఎంబడి శ్రీకాంత్‌ను బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు, గోనె సాయి, సీనియర్ నాయకులు మైపాల్‌రెడ్డి, మేడ వేణి శ్రీనివాస్, సంధ వేణి లక్ష్మణ్, కొక్కుల బాలకృష్ణ, నాడెం మల్లేశం, మల్యాల వెంకటేశం, వన్నెల బాల్‌రెడ్డి, గడ్డ రాజేశ్వర్‌రెడ్డి, కుంట రాజిరెడ్డి, రాజు, గుండేటి శ్రీనివాస్, మోతే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్లేట్స్. గ్లాసులు. విరాళం అందజేత

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**



కాలువ శ్రీరాంపూర్ మండలంలోని. మీర్జంపేట గ్రామంలో గల. రామాలయం ఆవరణలో గూడపు లింగారెడ్డి. వనిత దంపతులు. సుమారు 11వేల రూపాయల విలువచేసే పేపర్ ప్లేట్స్. 30 గ్రాసులను. విరాళంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సర్పంచ్ పోశాల శైలజ సదానందం గౌడ్ ల. చేతులమీదుగా గ్రామస్తులకు గురువారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం. సెక్రటరీ వేముల ప్రవీణ్ కుమార్. వార్డు సభ్యులు గొర్రె సుమలత. ఉదయ్ కుమార్. పచ్చిక సదాశివరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండలంలో తెలంగాణ. ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**



కాలువ శ్రీరాంపూర్ మండలంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో. పాఠశాలల్లో. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో. తెలంగాణ. ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ డాక్టర్ రాపల్లి రాములు .మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేందర్ కుమార్. పోలీస్ స్టేషన్ లో ఎస్సై సుధాకర్ ఎంఆర్సి భవన్ లో మండల విద్యాధికారి సిరిమల మహేష్. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి. విద్యుత్ కార్యాలయంలో ఏఈ పెరక శ్రీనివాస్. జూనియర్ కళాశాలలో ఇన్చార్జి బాలరాజు. వెలుగు కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు మౌనిక పాఠశాలలో హెచ్ఎంలు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు. జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు. మాజీ ప్రజాప్రతినిధులు. సెక్రెటరీ లు. జి పి ఓ లు.వివిధ శాఖల అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో అండగా ఉంటాం.. మంత్రి లక్ష్మణ్ కుమార్

**ధర్మారం, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

నంది మేడారం గ్రామంలో పలు బాధిత కుటుంబాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన మగ్గిడి తిరుపతి తండ్రి వెంకటయ్య,పులి సంధ్య, పుట్ట స్వామి కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు.అలాగే డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న అయాష్ను,కిడ్నీ సమస్యతో ఆపరేషన్ చేయించుకున్న వెలుతురు లచ్చయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రూప్లా నాయక్, సర్పంచ్ వీర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా.. నిమజ్జనం సురక్షితంగా జరిగేలా పటిష్ట చర్యలు.

## - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని పలు గణేష్ మండపాలను గురువారం రోజున జిల్లా ఎస్పీ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవాలు మరియు నిమార్జనం సురక్షితంగా జరిగేలా నిర్వాహకులకు అవగాహన కల్పించారు.

**ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడంతో పాటు పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని,జిల్లాలో గణేష్ మండపాలను జియో ట్యాగ్ చేయడంతో పాటు పోలీస్ పెట్రోలింగ్, బ్లూ కోల్ట్ వాహనాలతో రాత్రి, పగలు నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని వెల్లడించారు.పోలీసుల సూచనలు పాటిస్తూ నిర్దేశించిన సమయానికి గణేష్ విగ్రహాల



నిమజ్జనం పూర్తి చేసి, సురక్షిత నిమజ్జనానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.గణేష్ మండపాల వద్ద, శోభాయాత్రలో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామనిఎస్పీ హెచ్చరించారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం

**కోనరావుపేట, సెప్టెంబర్.17 (ప్రజా జ్యోతి)**

వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ (ఆది శ్రీనన్న) కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆది శ్రీనన్న, నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



# విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి

**ధర్మారం, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం నిర్వహించిన విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, విశ్వకర్మలకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు.విశ్వకర్మల సంక్షేమం కోసం ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకారం అందిస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. విశ్వకర్మల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రూప్ల నాయక్,విశ్వకర్మ సంఘం ధర్మారం మండల అధ్యక్షుడు వెంకటేష్, ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షుడు శ్యాంసుందర్, మండలంలోని పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సులోచన చిత్రపటానికి వొడితల ప్రణవ్ నివాళులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంత్ రెడ్డి తల్లి సులోచన ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గురువారం కుత్బుల్లాపూర్‌లోని వారి నివాసానికి వెళ్లి సులోచన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కొలను హనుమంత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మహేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# మోదీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం స్ఫూర్తిదాయకం

## - బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**ఇల్లందకుంట, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘమైన 25 ఏళ్ల నిర్విరామ రాజకీయ, పరిపాలనా ప్రస్థానం దేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం, ఆయన ప్రజా, రాజకీయ సేవకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇల్లందకుంట మండల బీజేపీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన 'ఆశీర్వాద దీపం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన మోదీ రాజకీయ ప్రస్థానం దేశ ప్రధానమంత్రి స్థాయికి చేరుకోవడం భారత రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని అన్నారు. గత 25 ఏళ్లలో మోదీ తీసుకున్న పలు నిర్ణయాలు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని పేర్కొన్నారు.దేశ ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ప్రధాని మోదీ మరింత కాలం దేశానికి సేవ చేసేలా దేవుడిని ప్రార్థిస్తూ 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బీజేపీ కార్యకర్తలు మోదీ ఆశయాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా జమ్మికుంటలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, ఆకుల రాజేందర్, కనుమల్ల విజయ, సీహెచ్ నరసింహరాజు, కంకణాల రవీందర్‌రెడ్డి, తూర్పాటి రాజు, కొండాల్‌రెడ్డి, సంపెల్లి సంపత్‌రావు, ఆదిరెడ్డి, గంగిశెట్టి రాజు, గుత్తికొండ రాంబాబు, ఇంగిలే ప్రభాకర్, చైతన్యరెడ్డి తదితరులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**తిమ్మాపూర్ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని 134 పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ , నాయకులు ఓదెలు తదితరులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. రజాకారుల పాలన నుండి తెలంగాణకు విముక్తి లభించిన సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వక్తలు వివరించారు. దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సాహసోపేతమైన పోరాటాన్ని కొనియాడారు. తెలంగాణ అమరులకు ఘన నివాళులు అర్పించారు.





**ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు**

తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోదీ దూరదృష్టి గల నాయకత్వంలో భారతదేశం ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలుస్తోందని నాయకులు ప్రశంసించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే అల్గునూరు చౌరస్తాలో లో ప్రధాని మోదీ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో భారీ ఎత్తున టపాసులు పేల్చి , కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ వేడుకలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల తిరుపతిరెడ్డి , బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్ , శ్రీనివాస్ రెడ్డి ,బూట్ల శ్రీనివాస్ ,మోహన్ , ఓదెలు ,8వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ తోర్తి సంతోష్, కన్వీనర్ వేల్పుల నరేష్ ,బుర్ర నరేష్ గౌడ్ , ముంజ ప్రశాంత్,బుర్ర మహేందర్ ,ఉప్పు శేఖర్ ,కర్లె వినయ్, లింగమూర్తి ,దాసం ప్రకాష్ ,మనీ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక పోలీస్ స్టేషన్‌లో ప్రజా పాలన దినోత్సవం

**వీణవంక, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్క రించుకుని గురువారం వీణవంక పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు. ఎస్సై ఆవుల తిరుపతి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమ ర్పించారు.ఈ సందర్భంగా ప్రజా స్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజా సంక్షేమం కోసం పోలీసుల బాధ్యతలను గుర్తుచేశారు. ప్రజలకు భద్రత, న్యాయం అందించడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు గౌరవం సమర్పించారు.



# 2 కిలోల గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్



**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్‌లో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. సీపీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు త్రి టౌన్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో హౌసింగ్ బోర్డు కాలనీ వరాహస్వామి ఆలయం సమీపంలో గురువారం ఇద్దరిని అదుపులోకి తీసుకుని సుమారు 2 కిలోల గంజాయి, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు సయ్యద్ ముబీన్ (34), మహమ్మద్ యూనస్ (29) నాగ్‌పూర్ నుంచి గంజాయి తీసుకొచ్చి కరీంనగర్ పరిసరాల్లో విక్రయించేందుకు ప్రయత్నించినట్లు త్రీటౌన్ సీఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని మానవత్వంతో ఆదుకున్న ఎన్ఆర్ఐ

## - ఎడమల బోజేందర్ రెడ్డి

**గొల్లపెల్లి , సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)**

అప్పుల బాధలు తాళలేక సింహచలం జగన్ అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన ఎండపెల్లి మండలం గుల్లకోట గ్రామంలో చోటుచేసుకుంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తీవ్ర మనోవేదనకు గురైన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయరు.అప్పుల బాధతో కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్తులు కోరుతున్నారు మానవత్వంతో స్పందించిన గొల్లపెల్లి మండలం శంకర్రావుపేట్ గ్రామానికి చెందిన ఎడమల బోజేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా 25000 రూపాయలు అందించరు వారి కష్టాల్లో అండగా నిలవాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సంబంధిత అధికారులు కూడా సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.బాధిత కుటుంబానికి భరోసా కల్పించి ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు ఇ కార్యక్రమం లో గుల్లకోట సర్పంచ్ మల్లేష్ గౌడ్ యూత్ నాయకులు అవారి చందు గుర్రం మల్లారెడ్డి సరసాని హన్మాంతరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

**కొడిమ్యాల,సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):**

మండలంలోని నాచుపల్లి,పూడూర్ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఉమా,సుధారాణి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే అనుబంధ పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి చెస్ ఛాంపియన్‌షిప్‌కు కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

## - జిల్లా స్థాయి అండర్17 చెస్ పోటీల్లో వరుసగా ఐదు రౌండ్లలో విజయాలు

## - టాప్5 విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**కోరుట్ల, సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి**

జిల్లా స్థాయి చెస్ పోటీల్లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జగిత్యాలలోని ఇండోర్ స్టేడియంలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్17 చెస్ ఛాంపియన్‌షిప్‌లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.పోటీల్లో వరుసగా ఐదు రౌండ్లలో విజయాలు సాధించి టాప్5 విజేతలుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చదరంగం ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు.

**- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు**

విగ్నేష్ 9వ తరగతి, శ్రీకీర్తన 10వ తరగతి,వేదశ్రీ 10వ తరగతి ఈ ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో ఆనందాన్ని నింపింది.

**- విద్యార్థులకు అభినందనలు**

ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్, పీటీ ఉపాధ్యాయులు, చదరంగం కోచ్ మాస్టర్‌మైండ్ అజయ్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.చదువుతో పాటు క్రీడల్లోనూ కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని కరెస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు అద్భుత




ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

**- క్రీడా ప్రతిభకు మరో గుర్తింపు**

జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం కోరుట్ల పబ్లిక్ స్కూల్ క్రీడా ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి చెస్ ఛాంపియన్‌షిప్‌లోనూ కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని పాఠశాలకు, కోరుట్ల పట్టణానికి మరింత పేరు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# లోడ్‌కు ఇక చెక్.. 160 కేవీకి డీటీఆర్

## - కొడిమ్యాలకు పెరిగిన విద్యుత్ సామర్థ్యం

**కొడిమ్యాల,సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని ఎస్ఎస్-12 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 100 కేవీ నుంచి 160 కేవీకి పెరిగింది. విద్యుత్ వినియోగం పెరగడంతో తరచూ ఎదురవుతున్న లోడ్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని డీటీఆర్ సామర్థ్యం పెంచినట్లు అధికారులు తెలిపారు. సామర్థ్యం పెంపుతో ఆయా ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మల్యాల ఏడీఈ మహేందర్, ఏఈ భాస్కర్, ఎస్ఎల్ఐ రమేష్‌బాబు, ఎల్ఐ కొమురయ్య, ఎల్ఎం శంకరయ్య, జేఎల్ఎం మనోజ్, సిబ్బంది అజయ్, ఆనంద్, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**ఎండపల్లి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి**

మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వెల్గటూర్ మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సంకోజు తిరుమలచారి, ప్రధాన కార్యదర్శి రామగిరి నందయ్య, సంఘం నాయకులు సుద్దాల రమేష్, సుద్దాల సంతోష్, తోగిటి ప్రభాకర్, బ్రహ్మాండ్లపెల్లి సతీష్, కిషన్, అరుణ్, వడకపురం తిరుపతి, నందయ్య, బొందుగుల సత్తయ్య, జగదీష్, సంకోజు ఈశ్వర్, సంకోజు నరేష్, గొల్లపల్లి ఆనందం, కొండపర్తి వెంకటాచారీ, తిప్పర్తి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ సమ న్యాయం

## - ప్రజా అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
## - అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయం
## - ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన
## - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్

**కోరుట్ల, సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి**





ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ సమ న్యాయం అందించాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజా అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించి, ప్రజా పాలన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రజలు సాగించిన పోరాటాలు, చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, వివిధ వర్గాల ప్రజలు చేసిన పోరాటాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడం, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం, ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రజా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

### - ప్రతి గడపకు ప్రజా పాలనే లక్ష్యం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనను ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తోందని తిరుమల గంగాధర్ తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, సమానత్వం ఉండేలా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో అర్హులైన పేదలకు రేషన్ కార్డుల మంజూరులో నిర్లక్ష్యం జరిగిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేసే ప్రక్రియను చేపట్టిందన్నారు. పేద ప్రజల ఆహార భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

### - దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తిరుమల గంగాధర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పేద ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, పేదరికాన్ని తగ్గించడం, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా అర్హులైన లబ్ధిదారులకు వాస్తవంగా చేరేలా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు.

### - ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తోందని తిరుమల గంగాధర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించుకోవాలని ఆయన సూచించారు. ఇంటి నిర్మాణం ఏ దశలో పూర్తవుతుందో, ఆ దశకు అనుగుణంగా ప్రభుత్వం మంజూరు చేసే నిధులు ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేసుకోవాలని కోరారు.

### - బడుగు బలహీనవర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తిరుమల గంగాధర్ స్పష్టం చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం, పేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, విద్య, వైద్యం, ఉపాధి, గృహ నిర్మాణ రంగాల్లో అభివృద్ధి సాధించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ సమైక్యత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో కోరుట్ల పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మరింత కృషి చేస్తుందని తెలిపారు.

### - ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

కోరుట్ల కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం దేశభక్తి, ప్రజా పాలన, తెలంగాణ ఉద్యమ త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కౌన్సిలర్ తోట గంగాధర్, నాయకులు బలిజ రాజిరెడ్డి, తెడ్డు విజయ్, వెంకటేష్, నేమోరి భూమయ్య, కటుకం దివాకర్, వెంకటస్వామి, ఎతిరాజం నర్సయ్య, అయిండ్ల గణేష్, ఎంబేరి సత్యనారాయణ, నజ్జు అమరేందర్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

---

# గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో ప్రజా పాలన దినోత్సవం,తెలంగాణ చరిత్రపై విద్యార్థులకు అవగాహన,

**ఎండపల్లి, సెప్టెంబరు 17, ప్రజా జ్యోతి**





తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎండపల్లి మండలం గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు తెలంగాణ చరిత్ర, ప్రజాపాలన దినోత్సవ ప్రాధాన్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పోలో ఫలితంగా నిజాం పాలన ముగిసి, తెలంగాణ భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని విద్యార్థులకు వివరించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను తెలియజేస్తూ, నాటి చారిత్రక పరిణామాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, మాలతి, ప్రశాంత్, కృష్ణారెడ్డి, శ్రీలత, పూర్వ ప్రాథమిక శిక్షకురాలు శిరీషతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన చారిత్రక రోజు

## - తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ

## - తెలంగాణ ప్రజల త్యాగాలను స్మరించుకున్న డాక్టర్ వై. అనూప్ రావు

**కోరుట్ల, సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం కోరుట్ల పట్టణంలోని విలీన గ్రామం ఎకిన్‌పూర్ ఆరవ వార్డులో, అలాగే పట్టణంలోని వెంకటేశ్వర టెంపుల్ ఎదుట జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై. అనూప్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతానికి మాత్రం విముక్తి లభించలేదన్నారు. నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.

### సర్దార్ పటేల్ చొరవతో తెలంగాణకు విముక్తి

నిజాం పాలకులు తెలంగాణ ప్రజలను అణచివేస్తూ, అందినకాడికి దోచుకుంటూ, తెలంగాణ ప్రాంతాన్ని పాకిస్తాన్‌లో విలీనం చేయాలని ప్రయత్నించారని డాక్టర్ అనూప్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల బాధలను తెలుసుకున్న అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత సైన్యాన్ని ఆపరేషన్ పోలో పేరుతో పంపించి నిజాం పాలనకు ముగింపు పలికారన్నారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిన చారిత్రక రోజని, ఎంతోమంది అమరవీరుల త్యాగఫలితంగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ చరిత్రను, అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సుదవేని మహేష్, ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గందె నవీన్, ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ, గోనెల రాజశేఖర్, నెమురి విజయ్, కార్యదర్శి ప్రేమ్ సాగర్, యువ మోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్, ప్రధాన కార్యదర్శి దామ శ్రావణ్, తైదాల ప్రశాంత్, వాసం లోకేష్, కొండా నవీన్, కొక్కుల బలరామ్, అల్లే రాజేందర్, సీనియర్ నాయకులు చిరుమల్ల ధనుంజయ్, సడిగే మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

## - ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, పాఠశాలల్లో జాతీయ పతాకావిష్కరణ

## - ప్రజాస్వామ్య పాలనలో ప్రజల భాగస్వామ్యంపై అవగాహన





**ఎండపల్లి, సెప్టెంబరు 17,ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎండపల్లి మండల వ్యాప్తంగా గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో కృపాకర్, తహసిల్దార్ కార్యాలయం ,పలు ప్రభుత్వ కార్యాలయాలలో మండల అధికారులు, గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచులు, విద్యాసంస్థల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమ చరిత్రపై అవగాహన..

మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ఉద్యమ చరిత్ర, ప్రజాస్వామ్య పాలన, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై ప్రసంగించారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజలు అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

### ప్రజల భాగస్వామ్యమే కీలకం

ప్రజా పాలనలో ప్రజల సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కరించడం, సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడం, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం ముఖ్యమని పలువురు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజల నుంచి వచ్చే సమస్యలు, సూచనలను అధికారులు పరిగణనలోకి తీసుకుంటే పాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజాపాలన స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు,

### గ్రామాల్లోనూ ఘనంగా

మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేకుండా విద్యుత్ స్తంభాలు..!

**కొడిమ్యాల,సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):**

మండలంలోని చెప్యాల గ్రామంలో సోలార్ ప్లాంట్ కోసం విద్యుత్ స్తంభాల ఏర్పాటు వివాదానికి దారితీసింది. ఇరిగేషన్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే స్తంభాలు ఏర్పాటు చేసినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గంగాధర మండలం నారాయణపూర్ చెరువు నుంచి కొడిమ్యాల మండలం కొండాపూర్ మైసమ్మ చెరువుకు నీటిని ఎత్తిపోసే పైపులైన్ మీదుగా సోలార్ ప్లాంట్ నుంచి విద్యుత్ సరఫరా చేసేందుకు స్తంభాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలంలో అనుమతులు లేకుండా స్తంభాలు ఏర్పాటు చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు మాట్లాడుతూ.. అనుమతి లేకుండా స్తంభాలు ఏర్పాటు చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని, నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పైపులైన్‌కు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా స్తంభాల ఏర్పాటు ఎలా జరిగిందనే అంశంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.



# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**భీమారం, సెప్టెంబర్ 17: (ప్రజాజ్యోతి)**

భారతీయ జనతా పార్టీ భీమారం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నాగం శివకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసి అమరులయ్యారని గుర్తుచేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఏనుగుల లచ్చయ్య, దుంపల నివేదిత మనోజ్‌రెడ్డి, లింగం గౌడ్, సీనియర్ నాయకులు జగన్‌రెడ్డి, లింగారెడ్డి, పెద్దారెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, శేఖర్, బద్దం జలపాతిరెడ్డి, వినయ్, ఎగుర్ల కుమార్, మధునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య స్ఫూర్తితో.. ప్రజాపాలన దినోత్సవం,

## - రాజారాంపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ,

**ఎండపల్లి, సెప్టెంబరు 17, ప్రజా జ్యోతి,**

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజారాంపల్లి , గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే ప్రజాపాలన లక్ష్యమని పేర్కొన్నారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం ,పాతగూడూరు గ్రామ సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి, రవి, లచ్చయ్య, బాలలింగం, శ్రీనివాస్, అశోక్, రఘు, రాజయ్య, శేఖర్, అంజి, దిలీప్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలు నిబంధనలు పాటించాల్సిందే!

## - డీజేలకు అనుమతి లేదు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

## - విద్యుత్, ట్రాఫిక్ భద్రతపై మండపాల నిర్వాహకులకు అవగాహన





**బుగ్గారం, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి):**

గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ధర్మపురి సీఐ ఏ. రామ్ నరసింహారెడ్డి, బుగ్గారం ఎస్ఐ జి. సతీష్ సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో బుగ్గారం పోలీసుల ఆధ్వర్యంలో మండపాల నిర్వాహకులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు, పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. డీజేలకు అనుమతి లేదు: గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజే సౌండ్‌కు ఎలాంటి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా సౌండ్ సిస్టమ్‌లను వినియోగించరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ భద్రతపై ప్రత్యేక దృష్టి: మండపాల వద్ద విద్యుత్ తీగలు, సౌండ్ సిస్టమ్, లైటింగ్ ఏర్పాట్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. అనధికారిక కనెక్షన్లు తీసుకోకుండా, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా మండపాల వద్ద వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. నిమజ్జనం సందర్భంగా పోలీసుల సూచనల మేరకు ఊరేగింపులు నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వకుండా సంయమనం పాటించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినా, ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత సంయమనం పాటిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బుగ్గారం ఎంపీడీవో సుమంత్, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ సాయి, గణేష్ మండపాల నిర్వాహకులు, గ్రామ సర్పంచులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బలరామ జయంతి వేడుకలు

**బుగ్గారం, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి):**

బలరామ జయంతిని పురస్కరించుకుని బుగ్గారం మండల భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు జెండాను ఎగురవేసి బలరాముడికి పూజలు నిర్వహించారు. అనంతరం రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, పాడి పరిశ్రమ ప్రోత్సాహంపై చర్చించారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం మండల ప్రతినిధులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**రాయికల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా భూపతిపూర్ గ్రామంలోని యువమిత్ర యూత్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు 11 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పండగ వాతావరణం గ్రామంలోని అన్ని కుటుంబాలలో సంతోషంగా జరగాలని, అన్ని దానలకన్నా అన్నదానం గొప్పది కాబ్బటి పేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు యువమిత్ర యూత్ సభ్యులు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువమిత్ర యూత్ సభ్యులు చెట్ పెల్లి మారుతి, గంగాధర్,కుడుక రాజు,ప్రశాంత్, శివ, మహేష్,కళ్యాణ్, సాత్విక్,ప్రవీణ్,మల్లికార్జున్, నందు, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ కావాలన్న కలను సాకారం చేసుకున్న అంజలి

## - ప్రభుత్వ పాఠశాల నుంచి

## వైద్య కళాశాల వరకు ప్రతిభతో ప్రస్థానం

**రాయికల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

చిన్నప్పటి నుంచే డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని పెట్టుకున్న రామాజిపేట గ్రామానికి చెందిన అంజలి తన కలను సాకారం చేసుకుంది. కష్టపడి చదివి, పట్టుదలతో ముందుకు సాగిన ఆమె తాజాగా నిర్వహించిన నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి రామగుండంలోని సిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.రామాజీపేట గ్రామానికి చెందిన కనికరపు రాజేష్, సునీత దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వీరిలో పెద్ద కుమార్తె అంజలి చిన్నప్పటి నుంచే చదువుపై ప్రత్యేక ఆసక్తి కనబరిచింది. ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించిన ఆమె అనంతరం గురుకుల పాఠశాలలో విద్యను కొనసాగించింది. పదో తరగతిలో 9.8 జీపీఏ సాధించి తన ప్రతిభను చాటుకుంది.అనంతరం గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించిన అంజలి 986 మార్కులు సాధించింది. చదువులో మంచి ప్రతిభ కనబరుస్తూ, చిన్ననాటి నుంచే వైద్య వృత్తిపై ఆసక్తి పెంచుకున్న ఆమె డాక్టర్ కావాలనే లక్ష్యంతో నీట్ ప్రవేశ పరీక్షకు సిద్ధమైంది. ఇందుకోసం ప్రత్యేక కోచింగ్ తీసుకుని, క్రమశిక్షణతో చదువుతూ లక్ష్య సాధన దిశగా అడుగులు వేసింది.తాజాగా వెలువడిన నీట్ ఫలితాల్లో అంజలి ఉత్తీర్ణత సాధించి ఎంబీబీఎస్ సీటు పొందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల, గురుకుల విద్యతోనే తన ప్రతిభను చాటుకుని వైద్య విద్యలో సీటు సాధించడం పట్ల గ్రామస్థులు అంజలిని అభినందించారు.అంజలి భవిష్యత్తులో సమర్థవంతమైన వైద్యురాలిగా ఎదిగి పేదలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ కుమార్తె చిన్ననాటి కల నెరవేరడంతో తల్లిదండ్రులు రాజేష్, సునీత ఆనందం వ్యక్తం చేశారు. అంజలి విజయంతో



రామాజిపేట గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

# ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్ల దొంగల ముఠా అరెస్ట్

## - వివరాలు వెల్లడించిన మల్యాల సిఐ మాదాస్ రాజకుమార్

**మల్యాల, సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లాలోని పలు మండలాల్లో వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి కాపర్ వైర్లను దొంగిలిస్తున్న ముఠాను పట్టుకున్నట్లు మల్యాల సిఐ మాదాసు రాజకుమార్ తెలిపారు. నిందితులు మల్యాల, వెల్గటూర్, ధర్మపురి, గొల్లపల్లి, బుగ్గారం మండలాల్లో 9 దొంగతనాలకు పాల్పడి 10 ట్రాన్స్‌ఫార్మర్లలోని వైర్లను అపహరించినట్లు వెల్లడించారు.అరెస్టయిన వారిలో మంచిర్యాలకు చెందిన కోట శ్రీను, పల్లపు సురేష్, సూర సురేష్ ఉండగా, మల్యాలకు చెందిన తపాలా బాబు (ఏ 1) పరారీలో ఉన్నాడని సిఐ తెలిపారు. నిందితుల నుంచి 39 కిలోల కాపర్ వైర్, ఒక ప్యాసింజర్ ఆటో, మొబైల్ ఫోన్, పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన మల్యాల ఎస్సై సందీప్ కుమార్, సిబ్బంది రాజేందర్, ఆంజనేయులు, విక్రాంత్‌లను జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు మల్యాల సీఐ మాదాసు రాజకుమార్ తెలిపారు.



# తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ

## - జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ నాయకులు..

## ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ





**రాయికల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకున్నారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటంలో రైతులు, విద్యార్థులు, మహిళలు, ప్రజలు ధైర్యంగా పాల్గొన్నారని నాయకులు పేర్కొన్నారు. రజాకారుల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడి అనేక త్యాగాలు చేశారని, వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కునారపు భూమేష్, కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్, వేముల రాము, తోపారపు సురేష్, వాసం రమేష్, రమాదేవి, సురతాని భాగ్యలక్ష్మి, కైరం సుదర్శన్, గద్దె మురళి, బోడుగం శ్రీకాంత్ రెడ్డి, కడార్ల శ్రీనివాస్, కట్కం కిషోర్, అల్లె నర్సయ్య, వాసం నరసయ్య, దాసరి సంతోష్, బూర్ల గోపి, సుతారి కిషన్, సింగు నరేష్, శేఖర్, ఎలిగేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో ఘనంగా ప్రజా పాలనా దినోత్సవ వేడుకలు

**భీమారం, సెప్టెంబర్ 17: (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పాలన సాగిస్తోందన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి-సంజీవ్, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, సోషల్ మీడియా ఇన్‌చార్జి భూరం అరుణ్, మార్కెట్ కమిటీ సభ్యులు పల్లి భీమయ్య, సురకంటి రాజారెడ్డి, మాజీ సర్పంచులు ఉత్కం శంకర్ గౌడ్, అంగడి ఆనంద్, సీనియర్ నాయకులు చెక్కపెల్లి శంకర్, పెద్దిరెడ్డి స్వామి, బందెల గంగాధర్, ప్యాట నరహరి తదితరులు పాల్గొన్నారు.



# 1000 రోజుల ప్రజా పాలన లో సంక్షేమం - అభివృద్ధి లక్ష్యాలుగా ముందుకు సాగుతోంది

## - ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

## జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి అజాహారుద్దీన్





**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మైనారిటీ వెల్ఫేర్, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజాహారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన నుండి తెలంగాణ విముక్తి పొంది భారతదేశంలో అంతర్భాగమైన చారిత్రాత్మక రోజని గుర్తుచేశారు. ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డినాయకత్వంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకుని, సంక్షేమం - అభివృద్ధి లక్ష్యాలుగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ ఆలయ పునర్నిర్మాణానికి రూ. 200 కోట్లు మంజూరు చేశామని, నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో మూడింటిలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ఏర్పాటు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ. 328.56 కోట్ల లబ్ధి, రూ. 500లకే 14.10 లక్షల గ్యాస్ సిలిండర్ల సరఫరా. ఉచిత విద్యుత్ కోసం రూ. 80.32 కోట్లు ,అదే విధంగా జిల్లాలో 10,365 మందికి ఇండ్లు మంజూరుకాగ, ఇప్పటికే 2,522 ఇండ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు,ఈ వేడుకల్లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, ఆర్డీవో మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**బుగ్గారం, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుగ్గారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వరాజయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగా లావణ్యశ్రీనివాస్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగునూరి నర్సగౌడ్, పార్టీ నాయకులు, గ్రామస్థులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



# అనుచరుడి కుటుంబానికి ఎమ్మెల్యే అండ

**కొడిమ్యాల,సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):** మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అంబటి తిరుపతి (40) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం తిరుపతి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగ భూషణ్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు,రామకిష్టాపూర్ సర్పంచ్ నెరేళ్ల మహేష్, ఏయంసి డైరెక్టర్ బర్ల లింగయ్య,ఉపసర్పంచ్ గుండు రాజ్ కుమార్, నాయకులు చిర్ర చింటూ, ముత్యం శంకర్,అంతడుపుల జలందర్,బొడ్డేల్లి భరత్, గోల్కొండ రాజు, అంబటి తిరుమలేష్, అనుమండ్ల అజయ్,తదితరులు పాల్గొన్నారు.





# మృణ్మయ పూజ భక్తి, ప్రకృతి పరిరక్షణకు ప్రతీక

**రాయికల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలోని విశ్వపాలిని సేవా సమితి మార్కండేయ మందిరం వారి ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మృణ్మయ పూజా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితులు గణపవరపు మల్లికార్జున శర్మ మాట్లాడుతూ మృణ్మయ అంటే మట్టితో చేసినది, పూజ అంటే దైవాన్ని ఆరాధించడం. ఈ సంప్రదాయంలో ముందుగా మట్టితో శివలింగాన్ని తయారు చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. అనంతరం అదే మట్టి సంప్రదాయబద్ధంగా అమ్మవారి విగ్రహ రూపాన్ని సంతరించు కుని దేవీ నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుడుతుంది. ఉత్సవాలు ముగిసిన అనంతరం నిమజ్జనం ద్వారా మట్టి తిరిగి ప్రకృతిలో కలుస్తుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం మరియు యువజన సంఘం సభ్యులు విగ్రహ దాతలు బాలే శేఖర్, జయశ్రీ,బాలే నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.



# కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలన

**కొడిమ్యాల,సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):** మండలంలోని రామకిష్టాపూర్ గ్రామంలో గురువారం కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. గ్రామంలో మొత్తం 35 దరఖాస్తులు రాగా 27 దరఖాస్తులను పరిశీలించామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీఓ స్వరూప తెలిపారు.సర్వేలో భాగంగా దరఖాస్తుదారుల ఆదాయం, భూమి వివరాలు, నాలుగు చక్రాల వాహనాలు, ప్రభుత్వ ఉద్యోగం తదితర వివరాలను మొబైల్ యాప్ ద్వారా పరిశీలించి నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా 700కు పైగా కొత్త పెన్షన్ దరఖాస్తులు వచ్చినట్లు, ఆయా గ్రామాల్లో మండలస్థాయి అధికారుల ఆధ్వర్యంలో దరఖాస్తుల పరిశీలన కొనసాగుతున్నట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు.



# పుష్పలత మృతికి సంతాపం..

## కుటుంబ సభ్యులకు జువ్వాడి నర్సింగరావు ధైర్యం

### - డాక్టర్. రఘు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి

### - పుష్పలత చిత్రపటానికి నివాళులర్పించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





**కోరుట్ల, సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి**

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) కోరుట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ రఘు తల్లి పుష్పలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు గురువారం డా. రఘు కుటుంబాన్ని పరామర్శించారు. మెట్‌పల్లిలోని డా. రఘు నివాసానికి చేరుకున్న జువ్వాడి నర్సింగరావు కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం పుష్పలత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘుతో మాట్లాడిన జువ్వాడి నర్సింగరావు, తల్లి మృతితో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కుటుంబానికి తన సానుభూతి, అండ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రజా జీవితంలో పరస్పర గౌరవం, మానవీయ విలువలకు ప్రాధాన్యతనిస్తూ, రాజకీయాలకు అతీతంగా విషాద సమయంలో కుటుంబాన్ని పరామర్శించడం ద్వారా జువ్వాడి నర్సింగరావు తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ సీనియర్ నాయకుడు అజర్ భాయ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి ముందస్తు సమాచారం ఇవ్వండి

## -ఎస్సై నరేష్ కుమార్

**కొడిమ్యాల,సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):**




గణేష్ నిమజ్జనాల సందర్భంగా మండపాల నిర్వాహకులు పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఎస్సై నరేష్‌కుమార్ కోరారు. సెప్టెంబర్ 16న సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పెద్ద కంచర్ల గ్రామం నేరేడు చెరువులో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆరుగురు విద్యార్థులు మృతి చెందిన ఘటన నేపథ్యంలో మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొడిమ్యాల మండలంలోని ప్రతి గణేష్ మండప నిర్వాహకుడు నిమజ్జనం సమయం, ప్రదేశాన్ని ముందుగానే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందిస్తే నిమజ్జన ప్రాంతంలో తగిన భద్రతా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.

# మోదీ జన్మదినం సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**కోరుట్ల, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం కార్యకర్తలు స్వామివారికి పూజలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు దామ శ్రావణ్, తైదాల ప్రశాంత్, ఉపాధ్యక్షులు వాసం లోకేష్, కొండ నవీన్, అల్లే రాజేందర్, కార్యదర్శులు కొక్కుల బలరాం, గుద్దేటి మనోజ్, పందిళ్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ ప్లేట్ల నివారణకు స్టీల్ ప్లేట్ల విరాళం

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు కోటే గంగాధర్, దాసరి గణేష్, అడ్లగట్ట గంగాధర్ ముందుకు వచ్చి ఒక్కొక్కరు 100 చొప్పున మొత్తం 300 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందజేశారు. ఈ స్టీల్ ప్లేట్లను భక్తాంజనేయ సేవా సమితి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పర్యావరణ హితమైన స్టీల్ ప్లేట్ల వినియోగాన్ని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ సేవా సమితి కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తాటిపల్లి విద్యార్థుల ప్రతిభ: ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

**జగిత్యాల రూరల్, సెప్టెంబర్17(ప్రజాజ్యోతి):**

రూరల్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ తాటిపల్లి పాఠశాల విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. గంగాధర్ తెలిపారు. రేపు జరగనున్న షటిల్ బ్యాడ్మింటన్, అలాగే ఈ నెల 23వ తేదీ నుంచి నిర్వహించే ఫుట్‌బాల్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాల విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ చాటి ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం గంగాధర్, గ్రామ సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి, పి.ఈ.టి సతీష్, ఉపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్, చంద్రశేఖర్, గంగారాం, సవిత, సునీత, శ్రీకాంత్, దేవి తదితరులు అభినందించారు. రాబోయే పోటీల్లోనూ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.




# ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడలకు భూపతిపూర్ హైస్కూల్ విద్యార్థులు

**రాయికల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జగిత్యాల జిల్లాస్థాయి అండర్ 14 క్రికెట్ విభాగంలో సోమ మన్విత్, చెస్ లో మూడపెల్లి చైత్ర , నక్క మనీష్ లు అత్యంత ప్రతిభ కనబరిచి త్వరలో జరగబోయే ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, జగిత్యాల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని రాయికల్ మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ పీడీ కె. రాజగోపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ ఎం యువి రమణి, ఉపాధ్యాయ బృందం, మరియు గ్రామస్థులు అభినందించారు.